కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : బుధవారం, 17 ఏప్రిల్ 2024
సంపుటి: 14, సంచిక: 12, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam



పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు
కలం నిఘా శ్రీరామ నవమి శుభాకాంక్షలు

రామయ్య కళ్యాణం
## ప్రత్యక్ష ప్రసారం
ప్రత్యక్ష ప్రసారానికి ఈసీ అనుమతి 02



ఏడాది మాత్రమే...
# లిల్లీపుట్ పాలన
## రేవంత్ బిజెపిలో చేరడం ఖాయం : కెసిఆర్



లోక్‌సభ ఎన్నికల వేళ తెలంగాణలో రాజకీయం వేడెక్కుతోంది. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈ క్రమంలోనే.. సంగారెడ్డి జిల్లా సుల్తాన్‌పూర్‌లో నిర్వహించి బహిరంగ సభలో రేవంత్ రెడ్డిపై కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అప్పుడప్పుడు రాజకీయంలో లిల్లీపుట్‌లకు కూడా అధికారం వస్తుందని.. ఈ ప్రభుత్వం కనీసం ఏడాది కూడా ఉండేలా కన్పించట్లేదంటూ కామెంట్ చేశారు. ఎమ్మెల్యేలు కాదు.. ఏకంగా ముఖ్యమంత్రే జంప్ కొడతాడేమో అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

వారు ఐదేండ్లు ఉంటే నల్లదేందో తెల్లదేందో తెలుస్తది
ఈ ఎన్నికల్లో రెండు సీట్లలో గెలుపు అనుమానమే
మన కండ్ల ముందే మనల్ని మోసం చేస్తున్న కాంగ్రెస్
జనం తిరగ బడడంతో సిఎంలో వణుకుడు
అన్ని జిల్లాల్లో రైతాంగం తిరగబడడం ఖాయం
పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించాలి
జహీరాబాద్, మెదక్ సమావేశంలో కెసిఆర్ వ్యాఖ్యలు

**సంగారెడ్డి, ఏప్రిల్16 (నిఘా న్యూస్):** ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రెండు సీట్ల కంటే ఎక్కువ రావని సర్వే రిపోర్టులు వస్తున్నాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బీజేపీలో కలిసే అవకాశం ఉందని కేసీఆర్ అన్నారు. సుల్తాన్‌పూర్‌లో ఏర్పాటు చేసిన జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాల బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు అన్ని ఆలోచించి ఓటు వేయాలి. మన కండ్ల ముందే మనల్ని మోసం చేస్తుంటే మళ్లా వారికే సద్ది కడితే, ఓట్లు వేస్తే ఆగమవుతాం. సంగమేశ్వర, బసవేశ్వర పూర్తి కావాలన్నా, కరెంట్ మంచిగా రావాలన్నా ఈ ప్రభుత్వం మెడలు వంచాలి. కాంగ్రెస్ గెలిచిందని మాకు ఓర్వలేని తనం ఏం లేదు. వారు కూడా ఐదేండ్లు ఉండాలి అప్పుడే నల్లదేందో తెల్లదేందో తెలుస్తది. కానీ ఈ సీఎం మాటలు చూస్తుంటే, సభల్లో ఆయన వణుకుడు చూస్తుంటే తెలంగాణ జనం తిరగబడ్డదని అర్థమవుతోంది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 2 సీట్ల కంటే ఎక్కువ రావని సర్వే రిపోర్టులు వస్తున్నాయి. అంతటా అన్ని జిల్లాల్లో కూడా రైతాంగా తిరగబడుతుంది. అందుకే నారాయణపేట సభలో –మిగతా 2వ పేజీలో





పౌరసత్వ చట్టంపై
## తగ్గేదే లే: మోడీ
విపక్ష పార్టీలవి ఓటు బ్యాంకు రాజకీయాలు


పాట్నా ఏప్రిల్ 16(నిఘా న్యూస్) విపక్ష పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తున్న వారు ఒక విషయం తెలుసుకోవాలని, సీఏఏ అమలు విషయంలో తాను ఎంతమాత్రం భయపడేది లేదని, వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని చెప్పారు. ఎన్డీయే అభ్యర్థులకు మద్దతుగా బీహార్‌లోని పూర్ణియాలో మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రధానమంత్రి మాట్లాడుతూ, తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎన్నో చర్యలు చేపట్టిందని, ఆర్జేడీ అధికారంలో ఉన్నప్పుడు అవకతవకల పాలన సాగించిందని అన్నారు. విపక్షాలు –మిగతా 2వ పేజీలో

భారీ ఎన్‌కౌంటర్..
## 29 మంది మృతి
మృతుల్లో మావోయిస్టు కీలక నేత శంకర్‌రావు
మరో 10 రోజుల్లో ఛత్తీస్‌గఢ్‌లో లోక్‌సభ ఎన్నికలు



**రాయ్‌పుర్ ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** మరో 10 రోజుల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనుండగా ఛత్తీస్‌గఢ్ లోని కాంకేర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసు కుంది. ఛోటే బేథియా పోలీస్‌స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో 29 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు బీఎస్ఎఫ్ తెలిపింది. మృతుల్లో మావోయిస్టు కీలక నేత శంకర్‌రావు కూడా ఉన్నాడని, అతడి మీద రూ.25 లక్షల రివార్డు ఉన్నట్లు –మిగతా 2వ పేజీలో

చంద్రబాబు..
## బెయిల్ షరతులు ఉల్లంఘించ వద్దు
ఏపీ సిఐడి పిటిషన్‌పై
సుప్రీమ్ కీలక ఆదేశాలు 02



ప్రవాసీయుల... సంక్షేమానికి
## ప్రత్యేక వ్యవస్థ
గల్ఫ్ ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు
గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక కార్యాచరణ
రైతు బీమా తరహాలో ఐదు లక్షల సాయం
గల్ఫ్ కార్మిక సంఘాల నేతలకు రేవంత్ హామీ

**హైదరాబాద్ ఏప్రిల్ 16(నిఘా న్యూస్):** గల్ఫ్ కార్మికులను ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గల్ఫ్ ఏజెంట్లకు చట్టబద్ధత ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలంగాణ గల్ఫ్, ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు పెట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. హైదరాబాద్ లోని తాజ్ డెక్కన్ లో మంగళవారం గల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో సిఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా –మిగతా 2వ పేజీలో





## చలిచీమల లెక్క కాంగ్రెస్‌ను చంపండి
హామీలపై అధికార పార్టీని నిలదీయండి
మెగా డీఎస్సీ అంటూ దగా డీఎస్సీ చేపట్టారు
కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగిన కేటీఆర్

*ఆదిలాబాద్ ఏప్రిల్ 16(నిఘా న్యూస్): చలి చీమలు కలిసి బలమైన సర్పాన్ని ఎలా చంపుతాయో అదే పద్ధతుల్లో ఈ కాంగ్రెస్ అనే విషసర్పాన్ని గులాబీ జెండా* –మిగతా 2వ పేజీలో

అభివృద్ధి చేస్తున్న...
## నాకే ఓటేయండి: జగన్
రాళ్లు వేయండి అంత మోందించండన్న బాబు
కార్లు మార్చినట్టు భార్యలను మార్చిన పవన్
ఇదేం అన్యాయం అని అడిగితే ఈ మధ్య బీపీ వస్తుంది
భీమవరం మేమంతా సిద్ధం సభలో సీఎం జగన్




**భీమవరం ఏప్రిల్ 16(నిఘా న్యూస్):** ప్రతిపక్ష నాయకులపై సీఎం వైఎస్ జగన్ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా భీమవరంలో నిర్వహించిన మేమంతా సిద్ధం కార్యక్రమంలో మాట్లాడారు. కొంగ జపం చేస్తున్నావని–మిగతా 2వ పేజీలో

18న ఎన్నికల
## నోటిఫికేషన్
అదేరోజు నుంచి
నామినేషన్ల స్వీకరణ 02
క్రిమినల్ కేసులపై అభ్యర్థులు
ప్రకటన చేయాలి



ప్రజల చేతికి...
## చిప్ప ఇచ్చిన జగన్
పీలేరు ఎమ్మెల్యే ఓ రబ్బర్ స్టాంప్
ఇక్కడ మంత్రి పెద్దిరెడ్డిదే రాజ్యం
పదేళ్లుగా ప్రజలను మోసం చేసిన బాబు, జగన్
పీలేరు సభలో షర్మిల విమర్శలు

**తిరుపతి ఏప్రిల్ 16(నిఘా న్యూస్):** పీలేరు ఎమ్మెల్యే ఒక రబ్బర్ స్టాంప్ ఇక్కడ పెద్దిరెడ్డిదే రాజ్యం. పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డిల కన్ను సన్నులో ఎమ్మెల్యే పని చేస్తాడు.. పెద్దిరెడ్డి ఏం చెప్తే, దాని ఎమ్మెల్యే అమలు చేస్తాడు అంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు–మిగతా 2వ పేజీలో





పతంజలి ప్రకటనలు...
## అబద్దాల మయం
పతంజలిపై మరోమారు
సుప్రీం ఆగ్రహం

*న్యూఢిల్లీ ఏప్రిల్ 16(నిఘా న్యూస్): ప్రజలను తప్పుదారి పట్టించే ప్రకటనల కేసులో యోగా గురు రామ్ దేవ్, పతంజలి డైరెక్టర్ బాలకృష్ణలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రంగా మండి పడిరది. కోర్టు వ్యవహారాల గురించి తెలియక పోవడానికి మీరేమీ అమాయకులు కాదని* –మిగతా 2వ పేజీలో

కూలి ఎగ్గొట్టిన వైసిపి...
## జగన్‌పై దాడికి కారణమా ..?
సభకు తీసుకువచ్చి క్వార్టరు ఇచ్చి
డబ్బులు ఇవ్వలేదన్న అక్కసు 02



జరిగిన సంఘటనను ధ్రువీకరించని పోలీసులు
జగన్‌పై రాయి దాడి కేసులో ఐదుగురు అనుమానితుల అరెస్ట్
విచారణలో సంచలన విషయం వెల్లడించిన యువకుడు



## ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకు జైలు
సంచలనం సృష్టించిన దళిత
యువకుల శిరో ముండనం కేసు

*కోనసీమ ఏప్రిల్ 16(నిఘా న్యూస్) ఆంధ్రప్రదేశ్ సంచలనం సృష్టించిన దళిత యువకుల శిరోముండనం కేసుకు సంబంధించి ఎట్టకేలకు తీర్పు విడుదలైంది. ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్సీ, మండపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులకు* –మిగతా 2వ పేజీలో

## ఏడాది మాత్రమే... లిల్లీపుట్ పాలన

(మొదటిపేజీ తరువాయి)

సీఎం భయం చూస్తుంటే ఈ గవర్నమెంట్ ఏడాది కూడా ఉండేటట్లు లేదని మనవి చేస్తున్నానని వ్యాఖ్యానించారు. ఎవడు ఎప్పుడు పోయి బీజేపీలో కలుస్తడో ముఖ్యమంత్రే జంప్ కొడుతడో ఏమైతదో తెలియని పరిస్థితి. సీఎం ఇక్కడ ఒకటి మాట్లాడుతున్నాడు. అక్కడ ఒకటి మాట్లాడుతున్నాడు. ఢల్లీకి పోయి బీజేపీకి ఓటు వేయమని చెబుతుండు. ఏం జరుగుతంది. ఎవరు ఎవరికి బీ టీమ్. ఎవరెవరూ కలిసిపోయారు. ఒక్కసారి ఆలోచన చేయాలి. ఏమరుపాటుగా ఉంటే ఇబ్బంది జరుగుతంది. ఇంకా మోసపోతే దెబ్బతింటం అని కేసీఆర్ పేర్కొన్నారు. ఇకపోతే కాంగ్రెస్ నేతలు అంబేద్కర్‌ను అవమానించారని, నేను కట్టించానని అంబేద్కర్ విగ్రహం దగ్గరికి కాంగ్రెస్ నేతలు వెళ్లలేదని కేసీఆర్ అన్నారు. అంబేద్కర్ విగ్రహం పెట్టాక తొలి జయంతి ఇది అని, అంబేద్కర్‌ను అవమానించిన పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. రేవంత్‌కు ఇంటెలిజెన్స్ రిపోర్టు కూడా వచ్చిందని, ఏడాది కూడా ఈ సర్కార్ ఉండేలా కనిపించట్లేదని వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే కాంగ్రెస్ నేతల్లో కూడా భయం నెలకొందని మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ఈ సమావేశంలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య కళ్యాణం ప్రత్యక్ష ప్రసారం

**హైదరాబాద్ ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** భద్రాచలం శ్రీ సీతారాముల కల్యాణం ప్రత్యక్ష ప్రసారానికి ఎన్నికల సంఘం అనుమతిచ్చింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాములోరి కళ్యాణం ప్రత్యక్ష ప్రసారం చేయకూడదని ఏప్రిల్ 4న ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. గత 40 ఏళ్లుగా లైవ్ టెలికాస్ట్ చేస్తున్నామని, ఈ నిర్ణయాన్ని పునః పరిశీలించాలని కోరుతూ తెలంగాణ దేవాదాయశాఖ ఈసీకి లేఖ రాసింది. ఈసీ నిర్ణయంపై రాజకీయ పార్టీలు కూడా అభ్యంతరం తెలిపాయి. దీంతో స్పందించిన ఎన్నికల సంఘం రేపటి కళ్యాణ మహోత్సవాన్ని లైవ్ ప్రసారం చేసేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## పౌరసత్వ చట్టంపై తగ్గేదే లే : మోడీ


(మొదటిపేజీ తరువాయి)

ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాట్లను అనుమతిస్తున్నాయని ఆరోపించారు. సీమాంచల్ చాలా సున్నితమైన ప్రాంతం. ఓట్ బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్న వారు సీమాంజల్ పూర్ణియా ప్రాంతంలో అక్రమ చొరబాట్లకు అనుమతిస్తూ భద్రతతో రాజీపడుతున్నారు. దేశ భద్రతను గందరగోళంలో పడేసే శక్తుల పట్ల మా ప్రభుత్వం ఒక కన్నేసి ఉంచుతుందని వీరికు భరోసా ఇవ్వదలచుకున్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం సీఏఏను వ్యతిరేకిస్తున్న వారు ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఈ విషయంలో నేను ఎవరికీ బెదరను, తలవంచేది కూడా లేదని మోదీ స్పష్టం చేశారు. సీమాంచల్, పూర్ణియా అబివృద్ధికి కట్టుబడి తమ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. దేశంలోని 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయట పడేశామని, వారికోసం తమ ప్రభుత్వం రేయింబవళ్లు పనిచేస్తోందని తెలిపారు. సీమాంచల్ ఏరియాలో వందే భారత్, నమో భారత్ రైళ్ల ద్వారా డపలప్‌మెంటీ కనెక్టివిటీ కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పదేళ్లలో తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఒక ట్రయిలర్ మాత్రమేనని, ఇప్పుడు సీమాచంల్, బీహార్, యావద్దేశాన్ని మరింత అభివృద్ధి దిశగా పరుగులు తీయిస్తామని భరోసా ఇచ్చారు. కాగా, పూర్ణియాలో లోక్‌సభ ఎన్నికల పోరు ఆసక్తికరంగా మారింది. ఇంతకుముందు ఈ సీటులో గెలిచిన పప్పూ యాదవ్ ఇక్కడ ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగారు. ఇటీవలే ఆయన కాంగ్రెస్‌లో చేరారు. ఇక్కడ తమ అభ్యర్థిగా సంతోష్ కుమార్‌ను బీజేపీ నిలబెట్టగా, బీమా భారతిని ఆర్జేడీ నిలబెట్టింది. 40 లోక్‌సభ స్థానాలున్న బీహార్‌లో మొత్తం 7 దశల్లోనూ పోలింగ్ జరుగనుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 40 సీట్లలో ఎన్డీయే 39 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 17 స్థానాల్లో, జేడీయూ 16 స్థానాల్లో గెలువగా, ఎల్‌జేపీ 6 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్‌కు ఒక సీటు దక్కింది.

## చంద్రబాబు.. బెయిల్ షరతులు ఉల్లంఘించ వద్దు

**న్యూఢిల్లీ ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** సుప్రీంకోర్టులో టీడీపీ అధినేత మాజీ సీఎం చంద్రబాబు నాయుడు బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ జరిగింది. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన బెయిల్ ను రద్దు చేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది ఏపీ సీఐడీ తరపున రంజిత్ కుమార్ వాదనలు వినిపించగా చంద్రబాబు తరపున సిద్ధార్థ్ లూథ్రా వాదనలు కొనసాగించారు. అయితే, బెయిల్ షరతులను చంద్రబాబు ఉల్లంఘించారని సీఐడీ పేర్కొంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుంది, అధికారుల లిస్ట్ మా వద్ద ఉందని నారా లోకేష్ అధికారులను బెదిరించారని లోకేష్ కొన్ని టీవీ చానల్స్ లో ఇచ్చిన ఇంటర్వ్యూలలో ఇదే మాట్లాడారని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే, బెయిల్ వచ్చింది చంద్రబాబుకు అయితే, కొడుకు మాట్లాడితే ఉల్లంఘన ఎలా అవుతుందని వాదించారు సిద్ధార్థ్ లూథ్రా. ఈ కేసు విచారణ జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ పంకజ్ మిథల్ బెంచ్ ముందు సాగింది. అయితే, బెయిల్ షరతులు ఉల్లంగించవద్దని ఈ సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబుకు స్పష్టం చేసింది సుప్రీంకోర్టు. ఇక, ఈ కేసులో తదుపరి విచారణను మే 7వ తేదీకి వాయిదా వేసింది. కాగా, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుపై అభియోగాలు మోపిన సీఐడీ.. ఆయన్ను అరెస్ట్ చేసింది.. ఆయన 50 రోజులకు పైగా రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో గడిపారు.. ఆ తర్వాత చంద్రబాబుకు మొదట ముందస్తు బెయిల్ మంజూరు చేసిన ఏపీ హైకోర్టు.. కొన్ని రోజుల తర్వాత రెగ్యులర్ బెయిల్‌ను మంజూరు చేసిన విషయం విదితమే.. దీంతో, ఏపీ కోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసింది ఏపీ సీఐడీ.

## పతంజలి ప్రకటనలు... అబద్ధాల మయం




(మొదటిపేజీ తరువాయి)

మంగళవారం సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. మూడు సార్లు కోర్టు ఆదేశాలను ధిక్కరించారని దుయ్యబట్టింది. మిమ్మల్ని క్షమించాలా వద్దా అని ఇంకా నిర్ణయించుకోలేదని జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ ఎ. అమానుల్లాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం పేర్కొంది. 'యోగా'కు వీరిరు అందించిన సహకారం మరువలేనిదని, అయితే వారి వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయుర్వేద ప్రయోజనాలను గురించి వివరించేందుకు ఇతర వైద్య వ్యవస్థలను దుర్వినియోగం చేయడం సరికాదని వ్యాఖ్యానించింది. చట్టం అందరికీ ఒకటేనని జస్టిస్ అమానుల్లా పేర్కొన్నారు. వారం రోజుల్లోగా క్షమాపణలు తెలుపుతూ బహిరంగ ప్రకటన విడుదల చేయాలని కోర్టు హెచ్చరించింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను ఏప్రిల్ 23కి వాయిదా వేసింది. బహిరంగ క్షమాపణలు చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని యోగా గురు రామ్‌దేవ్, పతంజలి డ్కెరెక్టర్ బాలకృష్ణలు సుప్రీంకోర్టుకు తెలిపారు. పంతజలి సహ వ్యవస్థాపకుడు రామ్‌దేవ్, ఆ సంస్థ సిఇఒ బాలకృష్ణ క్షమాపణలను తిరస్కరిస్తూ గత వారం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. కోర్టు చర్యలకు సిద్ధం కావాలని ఆదేశించింది. క్షమాపణ కాగితంపై మాత్రమే ఉందని, కానీ వారి యథావిధిగా వ్యవహరిస్తున్నారని మండిపడిరది. కోర్టు చర్యల నుండి తప్పించుకునేందుకు కేవలం ఆత్మరక్షణ కోసమే క్షమాపణలు చెప్పారని మండిపడిరది. 'క్యూర్ ఫర్ కొవిడ్' ప్రకటనలపై చర్యలు తీసుకోని ఉత్తరాఖండ్ ప్రభుత్వానికి చీవాట్లు పెట్టింది.

# ప్రవాసీయుల... సంక్షేమానికి ప్రత్యేక వ్యవస్థ

(మొదటిపేజీ తరువాయి)

పలు సమస్యలను వారు సీఎం రేవంత్ దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో 15 లక్షల కుటుంబాలు గల్ఫ్ ఉపాధిపై ఆధారపడి ఉన్నాయని కార్మికుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, గల్ఫ్ ఎన్ఆర్ఐ కార్మిక సంఘాల నేతలు హాజరయ్యారు.ణగల్ఫ్ కార్మికుల సహాయార్థం ప్రజా భవన్ లో ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేస్తాం. సీనియర్ ఐఏఎస్ నేతృత్వంలో ప్రత్యేక వ్యవస్థను తీసుకొస్తాం. ఉపాధి కోసం వెళ్లిన వారి వేతనాలు, బాగోగులు కూడా చూసుకోవాలి. ఓవర్సీస్ కార్మికుల కోసం పిలిప్పీన్స్, కేరళలో మంచి విధానం అమల్లో ఉంది. కొన్ని దేశాలు, ఇతర రాష్ట్రాలు అవలంబిస్తున్న విధానాలపై అధ్యయనం చేస్తున్నాం. పూర్తి స్థాయి అధ్యయనం తర్వాత సమగ్ర విధానం రూపొందిస్తాం. రైతు బీమా తరహాలోనే గల్ఫ్ కార్మికులకు బీమా అందిస్తాం. గల్ఫ్ కార్మికుల ప్రమాద బీమా రూ.5 లక్షలు ఇస్తాం. జూన్, జుల్కెలో పాలసీ డాక్యుమెంట్ విడుదల చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గల్ఫ్ దేశాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాలలోని చేస్తున్న తెలంగాణ ప్రవాసీయుల సంక్షేమానికి ఒక ప్రత్యేక వ్యవస్థను నెలకొల్పడానికి తమ ప్రభుత్వం కసరత్తు చేస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రవాసం అనేది విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధీనంలోని వ్యవహారమని పెర్కొన్నారు. ప్రధాన మంత్రి



కార్యాలయంలో విదేశీ మంత్రిత్వ శాఖ వ్యవహారాలను ఎనిమిదేళ్ళ పాటు పరిశీలించిన శేషాద్రి అనే సీనియర్ అధికారి ప్రస్తుతం తన కార్యాలయంలో సేవలందిస్తున్నారని, ప్రవాసీ సంక్షేమ విధానానికి సంబంధించి ఆయన విధివిధానాలను రూపొందిస్తున్నారని కూడా ఆయన పేర్కొన్నారు.

ప్రవాసీ సంక్షేమానికి సంబంధించి విధివిధానాలను రూపొందించడానికి ముందు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన తామే ప్రవాసీయులను అతిథులుగా పిలుస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ఒక సీనియర్ ఐఏయస్ అధికారి ఆధ్వర్యంలో ప్రజాభవన్‌లో ప్రవాసీయులకు సహాయం చేసే వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. సెప్టెంబర్ 17 లోపు దీన్ని ఏర్పాటు చేస్తామని కూడా ముఖ్యమంత్రి అన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంచుతామని ఆయన తెలిపారు. విదేశాలలో మరణించిన వారికి అయిదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించే విధంగా ఇప్పటికే సూత్రప్రాయంగా నిర్ణయించామని, అదే విధంగా న్యాయ సహాయం చేసే దిశగా కూడా ప్రణాళిక రూపొందిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. గమ్య దేశాలకు పత్యేకించి గల్ఫ్ దేశాలకు వెళ్ళక ముందు వారికి వారం రోజుల పాటు పునశ్చరణ తరగతుల ఏర్పాటుకు కూడా ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. స్వదేశంలో స్థిరాస్తులను కొనుగోలు చేసి కొంత మంది ప్రవాసీయులు మోస పోతున్నట్లుగా తాము గమనించామని, దీన్ని అరికట్టేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగాణ జాతీయ స్రవంతిలో గల్ఫ్ ప్రవాసం కీలకమైన అంశమని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. స్థానికంగా ఉపాధి లభించినా, లభించకున్నా మెరుగైన జీవన ప్రమాణాల కోసం గల్ఫ్ దేశాలకు ఉపాధి వలసలకు వెళుతున్నారని అన్నారు. బొంబాయి, బొగ్గుబాయి, దుబాయి అంటూ తెలంగాణ ఉద్యమంలో నినదించిన ఉద్యమ సారథి పదేళ్ళుగా ఒక్కసారి కూడా ప్రవాసీయులపై కన్నెత్తి చూడక పోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశానికి ఎనలేని ప్రాధాన్యత ఏర్పడిరది. ఈ క్రమంలో సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ణ2018లో నేను ఓడిపోయాను కాబట్టే

2019లో ఎంపీ అయ్యాను. ఆ తర్వాత 2023లో తెలంగాణ రాష్ట్రానికి సీఎం అయ్యాను. అలాగే, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా ఎమ్మెల్యేగా ఓడిపోయారు కాబట్టి 2024లో కేంద్ర మంత్రి అవుతారని అన్నారు. ఇక, తాను ఎమ్మెల్యేగా ఓడిపోతే కొందరు బాధ పడ్డారని తన శత్రువులు సంతోష పడ్డారని పేర్కొన్నారు.

గల్ఫ్ వలసలు ఎక్కువగా ఉన్న నిజామాబాద్ నుండి టి.జీవన్ రెడ్డిని లోక్‌సభకు పంపించవల్సిందిగా ముఖ్యమంత్రి ప్రవాసీయులకు విజ్ఞప్తి చేసారు. నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి టి. జీవన్ రెడ్డి, పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, వేములవాడ శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ ప్రవాసీ ప్రముఖుడు, మాజీ ఎమ్మెల్యే ఈరబత్తిని అనిల్‌తో పాటు గల్ఫ్ దేశాల నుండి వచ్చిన ప్రతినిధులు సమస్యలను వివరించారు. సమావేశానికి మంద భీంరెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించగా కృష్ణ ధోనికెని, వంశీ గౌడ్, గుండేళ్ళ నర్సింహా, గుగిళ్ళ రవి గౌడ్, గణెశిశ్, విరీర్ ఆయూబ్ అలీ ఖాన్, గడ్డం హరిక, కోటపాటి నర్సింహానాయుడు, చింతలటన ప్రవీణ్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఖతర్ నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చిన ఖర్జూరపు పళ్ళను ఖతర్‌లోని తెలంగాణ ప్రవాసీ సంఘం నాయకుడు ఖాజా నిజామొద్దీన్ అందజేశారు.

# అభివృద్ధి చేస్తున్న... నాకే ఓటేయండి : జగన్

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబును, పెళ్లిళ్ల వ్యవహారాన్ని పవన్‌కల్యాణ్ ను ప్రశ్నించినందుకు తనపై కోపాన్ని పెంచుకున్నారని ఆరోపించారు. రాళ్లు వేయండి.. అంతం చేయండని పిలుపునిస్తున్నారని ఆరోపించారు. రౌడీయిజానికి విరీసం, బాబుకు మోసం పుట్టుకతో వచ్చినేవనని దుయ్యబట్టారు. ఏపీలో అమలవుతున్న సంక్షేమ , రైతు రాజ్యాన్ని చంద్రబాబు కూటమి అంతం చేయాలని చూస్తుందని ఆరోపించారు. పేదలకు మంచి చేయడం వల్ల ఓర్వలేక అన్ని పార్టీలు కలిసి ఒక్క జగన్ విరీద దండయాత్రలు చేస్తున్నారని విమర్శించారు. సీఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర 16వ రోజు మంగళవారం ఉమ్మడి పపశ్చిమ గోదావరి జిల్లాలో కొనసాగుతోంది. భీమవరంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌లపై నిప్పులు చెరిగారు. మోసాలు పొత్తులను నమ్ముకొని బాబు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఒక్క జగన్‌కు వ్యతిరేకంగా విపక్షాలన్నీ ఒక్కటయ్యాయన్నారు. వీళ్లందరూ నాపై బాణాలు ఎక్కుపెట్టారు. వారి బాణాలు తగిలేవి జగన్‌కా సంక్షేమ పథకాలకా అని సభకు హాజరైన అవేష జనవాహినిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మంచి చేసే ఒక్కడి కోసం నిలుస్తారా..? మోసాల చేసేందుకు మూకుమ్మడిగా వచ్చే వాళ్లను ఆదరిస్తారా నిర్ణయించు కోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు సీఎం జగన్. ప్రశ్నిస్తే చంద్రబాబు, పవన్, పురంధేశ్వరిలకు బీపీ వస్తుందని సెట్కెర్లు వేశారు. చంద్రబాబుతోనే అభివృద్ధి అంటూ భజంత్రీల భజనపైనా విరుచుకుపడ్డారు.

ఐదేండ్లలో లంచాలు, వివక్ష లేకుండా 2.72 వేల కోట్లు సంక్షేమానికి ఖర్చుచేశామని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేశామని వివరించారు. 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసినా చంద్రబాబు పేదలకు మంచి చేసే పథకం ఏది అమలు చేయలేదని, సాధ్యం కాని హావిరీలు ఇస్తున్న వారిపై ఓటు వేసే ముందు జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. సంక్షేమ, రైతు రాజ్యాన్ని చంద్రబాబు కూటమి అంతం చేయాలని చూస్తోందని మండిపడ్డారు. కూటమి కుట్రలను ప్రజలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. సాధ్యం కానీ హావిరీలతో బాబు మళ్లీ వస్తున్నాడని ఆయనకు ఓటేస్తే పథకాలన్నీ కూడా మునిగిపోతాయని అన్నారు. వీరీ బిడ్డ వైఎస్ జగన్‌ది పేదలపక్షమని తనకు ఓటేస్తే జరుగుతున్న మంచి కొనసాగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో తమది పేదలపక్షం అని కూటమి కుట్రలను ప్రజలు అడ్డుకోవాలంటూ కోరారు. కూటమి నేతలకు ఓటేస్తే పథకాలన్నీ ముగిసి పోతాయంటూ చెప్పారు. చంద్రబాబు కోపంతో శాపనార్థాలు పెడుతున్నారని తన పైన రాళ్లేయమని, అంతం చేయమని చెబుతున్నారంటూ పేర్కొన్నారు. ఓ వ్యక్తి నియోజకవర్గాలను మారుస్తున్నాడని అందరూ కలిసి తన ఒక్కడిపైనే దాడి చేస్తున్నారన్నారు. తనకు పేదల సైన్యం అండగా ఉందన్న జగన్ 58 నెలలుగా నేరుగా లబ్దిదారుల ఇంటికే సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. మంచి చేయడం తమ ప్రోగ్రెస్ రిపోర్ట్ అని మోసాలు చేయడమే చంద్రబాబు ట్రాక్ రికార్డ్ అంటూ సీఎం జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు ఓవైపు చెరువులో కొంగలా చేపలను తింటూ మరోవైపు జపం చేస్తున్నట్లు నటిస్తున్నారని మండిపడ్డ సీఎం వైఎస్ జగన్. ఆ ప్రశ్న అడిగినందుకే తనపై చంద్రబాబుకు కోపం ఎక్కువయిందన్నారు. మోసాలు పొత్తులను నమ్ముకొని చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు దత్తపుత్రుడు నియోజకవర్గాలను సైతం అలవోకగా మార్చేస్తున్నాడని ఆరోపించారు.జగన్. ఇదేం అన్యాయం అని దత్తపుత్రుడిని అడిగితే ఆయనకు కూడా ఈ మధ్య బీపీ వస్తోందని సెట్కెర్లు వేశారు. ఆడవాళ్ల జీవితాలను నాశనం చేయడం, చులకనగా చూడటం తప్పు కాదా అని ప్రశ్నించారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పై మరోసారి ఘాటుగా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాన్ వ్యక్తిగత జీవితం గురించి జగన్ చేసిన వ్యాఖ్యలు విపరీతంగా వైరల్ అవుతున్నాయి. నాలుగేళ్ల కోసారి కార్లు మార్చినట్లుగా దత్తపుత్రుడు భార్యలను మారుస్తున్నారని జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే ప్రస్తుతం నియోజకవర్గాలను కూడా అలవోకగా మారుస్తున్నారని అన్నారు. పెళ్లికి ముందు దత్తపుత్రుడు పవిత్రమైన హావిరీలు ఇచ్చి పిల్లల్ని పుట్టించిన తర్వాత భార్యలను వదిలేశారని జగన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇలా ఒకసారి చేస్తే పొరపాటు అని మళ్లీ మళ్లీ చేస్తే అది అలవాటు అని అంటారని జగన్ అన్నారు.

# చలి-చీమల లెక్క కాంగ్రెస్‌ను చంపండి

(మొదటిపేజీ తరువాయి)

కప్పుకున్న చలి చీమలే చావుదెబ్బ కొడుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కొంత మంది నాయకులు బీఆర్ఎస్‌ను వీడారని కేటీఆర్ పేర్కొన్నారు. ముధోల్, నిర్మల్, కాగజ్‌నగర్‌లో పెద్ద నాయకులు పోయారు. అధికారం రాగానే మా వద్దకు వచ్చారు. అధికారం పోగానే మళ్లీ పోయారు. పార్లమెంట్ ఎన్నికల్లో గట్టిగా పోరాడితే.. పక్కాగా గెలుస్తాం. ఆదిలాబాద్‌లో త్రిముఖ పోటీ ఉంటుంది. బీజేపీ, కాంగ్రెస్‌పై ప్రజలు మంట విరీద ఉన్నారు. మొన్న ఇచ్చిన హావిరీలను ప్రజల్లోకి తీసుకెళ్దాం. లంబాడా, ఆదివాసీ సోదరులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాం. పోడు భూములకు పట్టాలు ఇచ్చుకున్నాం. సేవాలాల్ జయంతిని అధికారికంగా జరుపుకున్నాం. కుమ్రం భీం జల్ జంగల్ జవిరీన్ అని అంటే దాన్ని ఆచరణలో కేసీఆర్ చేసి చూపించారు. ఇంటింటికి నీళ్లు ఇచ్చారు. ప్రతి ఎకరాకు సాగు నీరు అందించారు. హరితహారం పేరుతో జంగల్‌ను కాపాడారు. కుమ్రం భీం ఆశయాలను అలా కేసీఆర్ ముందుకు తీసుకుపోయారు. నాటి



ప్రభుత్వాలు కుమ్రం భీంను గుర్తించలేదు, పట్టించుకోలేదు. జోడెన్‌ఘాట్‌లో కుమ్రం భీం స్మారక విగ్రహాన్ని ఏర్పాటు చేసి, అధికారికంగా జయంతి, వర్ధంతి ఉత్సవాలు నిర్వహించి, నిజమైన నివాళులర్పిచాం. కొత్తగా ఆసిఫాబాద్ జిల్లా ఏర్పాటు చేసి కుమ్రం భీం పేరు పెట్టి ఆయన ఆశయాలను నెరవేర్చాం అని కేటీఆర్ తెలిపారు.ఆనాడు ఇంద్రవెల్లిలో కాల్పులు జరిపింది కాంగ్రెస్ ప్రభుత్వమే. అదే ఇంద్రవెల్లికి రేవంత్ రెడ్డి వస్తాడు. సిగ్గు లేకుండా, మాటల్లో నిజాయితీ లేకుండా అమరవీరులకు క్షమాపణ చెప్పకుండా గిరిజనులను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంది. ఇవన్నీ గ్రామాల్లో వివరించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం విరీద ప్రజలకు ఉన్న భ్రమలు తొలగిపోయాయి. మే 13న కర్రుకాల్చి వాత పెట్టాలని చూస్తున్నారు. బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రజలు సిద్ధంగా ఉన్నారు. అధికారం శాశ్వతం కాదు పోయింది అధికారం మాత్రమే. కార్యకర్తల్లో పోరాట పటిమ తగ్గలేదు. గ్రామాల్లో కార్యకర్తలు గట్టిగా ఉన్నారు. పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, సొసైటీ ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానే అని కేటీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలోని నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హావిరీని కూడా అమలు చేయడం లేదని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ గవర్నమెంట్‌లో టెట్ ఫీజు 400 పెడితే ఇంత ఎక్కువ పెడుతారా..? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే టెట్ ఫీజు వసూలు చేయకుండా ఉచితంగా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పిస్తామన్నారు. కానీ ఇవాళ టెట్ ఫీజు రూ. 1000 చేశారు. ఇంకా ఎంత పచ్చి మోసం చేసిందంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన 5 వేల డీఎస్సీ ఉద్యోగాలకు మరో 5 వేల ఉద్యోగాలు కలిపి రేవంత్ రెడ్డి నోటిఫికేషన్ ఇచ్చారు. అప్పుడేమో ఇది దగా డీఎస్సీ.. మెగా డీఎస్సీ కాదు అని రేవంత్ అన్నారు. 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే 5 వేల పోస్టులకే నోటిఫికేషన్ ఎందుకు ఇస్తున్నావని ప్రశ్నించారు. ఇవాళ ఐదు వేలకు మరో ఐదు వేలు కలిపి పది వేలకు నోటిఫికేషన్ ఇచ్చారు. మరి ఇది దగా డీఎస్సీ కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు.

# ప్రజల చేతికి... చిప్ప ఇచ్చిన జగన్

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. ఎమ్మెల్యేకు ఎలాంటి స్వతంత్రత లేదన్నారు. అలాగే పెద్దిరెడ్డి నిరంకుశ రాజ్యం నడిపిస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం. పీలేరు బహిరంగ సభలో షర్మిల మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పెద్దిరెడ్డి భారీగా అవినీతికీ పాల్పడారని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన ఒక్క హావిరీ ఒక్కట్కెనా నెరవేర్చారా అని ప్రశ్నించారు. 10 ఏళ్లుగా బాబు, జగన్‌లు రాష్ట్ర ప్రజలను మోసం చేశారని. రాష్ట్ర హక్కుల కోసం ఎవరు పోరాడలేదని విమర్శించారు. ప్రత్యేక హెూదా సంజీవని లాంటిదని చెప్పుకొచ్చారు. హెూదా వచ్చి ఉంటే రాష్ట్రంలో వేల సంఖ్యలో పరిశ్రమలు వచ్చేవని హెూదా 15 ఏళ్లు కావాలని పట్టుబట్టిన బాబు హెూదా అంటే జ్కెల్లో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీలు రాజీనామా చేస్తే ఎందుకు రాదో అని చెప్పిన



జగన్ అధికారంలోకీ వచ్చాక ఒక్కరి చేత కూడా రాజీనామా చెయ్యించలేదని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి కనీసం రాజధాని కూడా లేదని.. మన చేతిలో చిప్ప పెట్టారని మండిపడ్డారు. జగన్ పాలనలో అన్ని వర్గాలను మోసం చేశారన్నారు. వైఎస్ఆర్ హయాంలో రైతే రాజు అని రుణమాఫీ దగ్గర నుంచి మద్దతు ధర వరకు వైఎస్ఆర్ ఇచ్చారని గుర్తుచేశారు. వ్యవసాయానికి సబ్సిడీ పథకాలను వైఎస్ఆర్ అమలు చేశారన్నారు. జగన్ పాలనలో కనీసం పంట నష్టం జరిగితే పరిహారం కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రిప్‌పై కూడా సబ్సిడీ లేదని ఇన్పుట్ సబ్సిడీని బంద్ చేసారన్నారు. జగన్ పాలనలో అప్పు లేని రైతు లేదని షర్మిల అన్నారు. వైఎస్ఆర్ హయాంలో రేషన్ షాపుల్లో 11 రకాల వస్తువులు ఇచ్చేవారని ఇప్పుడు బియ్యం తప్పా అన్ని బంద్ అయ్యాయన్నారు. రాష్ట్రంలో అన్ని వస్తువుల ధరలు పెంచారని దుయ్యబట్టారు. ఒక చేత్తో ఇచ్చి ఇంకో చేత్తో గుంజుకుంటున్నారన్నారు. మట్టి చెంబు ఇచ్చి వెండి చెంబు గుంజుకుంటున్నారని విరుచుకు పడ్డారు. జగన్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు ఎక్కడ అని ప్రశ్నించారు. మద్యపాన నిషేధం అని చెప్పి.. సర్కారే మద్యం అమ్ముతుందని. ఇదేనా మద్య నిషేధం అంటూ నిలదీశారు. రాష్ట్రం అంతా మాఫీయా మయం అయ్యిందన్నారు. హత్యా రాజకీయాలు, గూండా రాజకీయాలు పెట్రేగిపోతున్నాయన్నారు. అభివృద్ధిని పక్కన పెట్టి బీజేపీకి బానిసగా మారారని ఆరోపించారు. టీడీపి, వైసీపీలకు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్లే అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్‌తోనే 10 ఏళ్లు హెూదా అని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు.

## 18న ఎన్నికల నోటిఫికేషన్

**హైదరాబాద్ ఏప్రిల్ 16(నిఘా న్యూస్):** లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ గురువారం అంటే ఏప్రిల్ 18వ తేదీన విడులకానుందని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్ వెల్లడిరచారు. ఆ రోజే నుంచే ఎంపీ అభ్యర్థల నుంచి నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. మంగళవారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నామినేషన్ వేసే అభ్యర్థులు తమపై ఉన్న క్రిమినల్ కేసులు బహిరంగంగానే ప్రకటన చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. పోటీ చేసే అభ్యర్థి ఖచ్చితంగా 25 ఏళ్లు నిండిన వారై ఉండాలన్నారు. అయితే నామినేషన్లు దాఖలుకు సమయం ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు మాత్రమే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇక రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయానికి నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితోపాటు అయిదుగురికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. వంద విరీటర్ల దూరంలోనే వాహనాలు నిలపాలన్నారు. ఇక గత లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్, సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో కేవలం 45 శాతం మేరే ఓటింగ్ జరిగిందని గుర్తు చేశారు. సారి ఆ ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల విధులకు హాజరుకాకుంటే ఎఫ్ఐఆర్ బుక్ చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులను ఆయన హెచ్చరించారు. ఎన్నికల శిక్షణ కోసం 23 వేల మందిని పిలిస్తే. వారిలో 3, 700 మంది శిక్షణకు హాజరుకాలేదన్నారు. అయితే ఎన్నికల నగరా మోగిన నాటి నుంచి నేటి వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో జరిగిన తనిఖీల్లో రూ. 16 కోట్లు సీజ్ చేయగా.. అందులో రూ.14 కోట్లు నగదు ఉందని చెప్పారు. అలాగే ఇప్పటి వరకు ఎంసీసీ కేసులు 3 నమోదు కాగా 265 మందిని కోడ్ ఉల్లంఘన కింద అరెస్ట్ చేసినట్లు ఆయన వివరించారు.

## ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకు జైలు

(మొదటిపేజీ తరువాయి)

విశాఖపట్నం ఎస్సీ ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం జ్కెలు శిక్ష విధించింది. ఈ కేసులో వైసీపీ ఎమ్మెల్సీకి 18 నెలల జ్కెలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. అలాగే మరో సెక్షన్ కింద ఆరు నెలల జ్కెలు శిక్ష విధించింది. జ్కెలు శిక్షతో పాటు లక్షా 50 వేల జరిమానాను అట్రాసిటీ కోర్టు విధించింది. ఈ కేసులో మొత్తం 10 మందిని కోర్టు దోషులుగా గుర్తించింది. ఈ పది మందిలో ఒకరు మృతి చెందారు. తీర్పు సమయంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కోర్టులోనే ఉన్నారు. 1996 డిసెంబర్‌లో రామచంద్రపురం మండలం వెంకటాయ పాలెంలో ఐదుగురు దళిత యువకులను చిత్రహింసలకు గురి చేసి ఇద్దరికి శిరోముండనం చేశారు. ఈ ఘటనపై అప్పట్లో కేసులు నమోదు అయ్యాయి. శిరోముండనం ఘటనలో పది మందిని నిందితులుగా పోలీసులు గుర్తించారు. ప్రధాన ముద్దాయిగా అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఉన్నారు. ప్రస్తుతం మండపేట నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తోట త్రిమూర్తులు బరిలో ఉన్నారు. ఈ కేసులో అప్పట్లో తోట త్రిమూర్తులు జ్కెలుకు కూడా వెళ్లారు. ఈ కేసు 2019 నాటి వరకు మొత్తం 146 సార్లు వాయిదా పడిరది. దాదాపు 28 సంవత్సరాలుగా న్యాయం కోసం నిరీక్షిస్తున్న బాధితులు, దళితసంఘాలకు విశాఖ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో ఫలితం లభించినట్ల్కెంది. కోర్టు తీర్పుతో బాధితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## భారీ ఎన్‌కౌంటర్.. 29 మంది మృతి

(మొదటిపేజీ తరువాయి)

పోలీసులు చెప్పారు. ఎదురు కాల్పుల్లో బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్, ఇద్దరు జవాన్లు గాయపడినట్లు సమాచారం. బీఎస్ఎఫ్, డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ బలగాలు సంయుక్తంగా కూంబింగ్ చేపడుతుండగా మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఛోటేబేథియా పీఎస్ పరిధిలోని హపటోలా అటవీ ప్రాంతంలో ఇరుపక్షాల మధ్య ఎన్‌కౌంటర్ మొదలైందని బీఎస్ఎఫ్ తెలిపింది. ఘటనా స్థలంలో ఏకే 47 తుపాకులు, ఇతర ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. గాయపడిన భద్రతా సిబ్బందిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఇదిలాఉండగా కాంకేర్ లోక్‌సభ స్థానానికి రెండో దశలో భాగంగా ఏప్రిల్ 26న పోలింగ్ నిర్వహించనున్నారు.

## కూలి ఎగ్గొట్టిన వైసిపి... జగన్‌పై దాడికి కారణమా ..?

**విజయవాడ ఏప్రిల్ 16(నిఘా న్యూస్):** సిఎం జగన్ పై దాడి కేసుకు సంబంధించి పోలీసులు కీలక సమాచారాన్ని గుర్తించారు. ఐదుగురు యువకులను సిట్ అధికారులు అదుపులోకి తీసుకొని విచారించారు. ఈ ఐదుగురిలో ఒక యువకుడు సిఎం జగన్ పై రాయితో దాడి చేసినట్లు పోలీసులు గుర్తించారు. సీసీ ఫుటేజీ వీడియోల్లో యువకుడిని గుర్తించినట్లు సమాచారం. ఆ యువకుడు అజిత్ సింగ్ నగర్ వడ్డెర కాలనీకి చెందిన సతీష్‌గా గుర్తించారు. దాడి చేయడానికి గల కారణాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. సీఎం జగన్ పై రాయి దాడి ఘటనకు సంబంధించి ఐదుగురు యువకులను అనుమానితులుగా గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అజిత్ సింగ్ నగర్ వ్డడెర కాలనీగా చెందిన సతీష్ అలియాస్ సత్తి అనే యువకుడే సీఎంపై రాయితో దాడి చేసినట్లు పోలీసులు గుర్తించారు. దాడి చేసిన సమయంలో అతనితో పాటు ఉన్న నలుగురు యువకులు ఆకాష్, దుర్గారావు, చిన్నా, సంతోష్ లను సైతం సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. సీఎంపై ఫుట్ పాత్ ట్కెల్స్ రాయి ముక్కతో దాడి చేసినట్లు తెలుస్తోంది. ట్కెల్స్ రాయిని జేబులో వేసుకుని వచ్చి సడెన్ గా దానిని విసిరినట్లు పోలీసులు గుర్తించారు. కాగా, పోలీసు విచారణలో యువకుడు సతీష్ షాకింగ్ విషయాలు వెల్లడిరచినట్లు తెలుస్తోంది. తమకు వైసీపీ నేతలు క్వార్టర్ బాటిల్, రూ.350 ఇస్తామని ఆశ చూపి మరీ సభకు తీసుకొచ్చారని తీరా వచ్చాక మద్యం బాటిల్ చేతిలో పెట్టి వెళ్లిపోయారని చెప్పినట్లు సమాచారం. డబ్బులివ్వకుండా వెళ్లిపోవడంతోనే సీఎం జగన్ ను రాయితో కొట్టినట్లు పోలీసుల విచారణలో నిందితుడు చెప్పినట్లు తెలుస్తోంది. అయితే, ఈ విషయాన్ని సిట్ అధికారులు అధికారికంగా ధ్రువీకరించ లేదు. దాడి ఘటనపై విచారణ కొనసాగుతోంది. 'క్వార్టర్ మేటర్ ఇస్తానన్న రూ.350 ఇవ్వకపోతే మండదా అక్కా మండదా చెల్లీ మండదా తమ్ముడు మండదా అన్నా అని ట్వీట్ లో పేర్కొన్నారు.



కాచిగూడ, నల్లకుంట డివిజన్ బిఆర్ఎస్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ప్రసంగించిన అంబర్ పేట శాసనసభ్యులు కాలేరు వెంకటేష్. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మేడి ప్రసాద్ భీష్మ దేవ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.
*-నల్లకుంట, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):*

## భక్తి భావంతో రాములోరి కళ్యాణం

### ప్రశాంతతకు సహకరించాలని పోలీసుల విజ్ఞప్తి




**కారేపల్లి, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు ఇవ్వకుండా భక్తి భావంతో కారేపల్లి కామేపల్లి మండలాలలో సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా జరుపుకోవాలని కారేపల్లి రూరల్ సిఐ బి.తిరుపతిరెడ్డి సూచించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కళ్యాణ మహోత్సవం అనంతరం గ్రామాలలో స్వాములవారిని ఊరేగించే సందర్భంలో గ్రామస్తులు సమన్వయం పాటిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవాలన్నారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సీఎం సహాయ నిధి అందజేసిన కాంగ్రెస్ నేత

### ఉప్పల్ కాంగ్రెస్ ఇన్ చార్జీ పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రామంతాపూర్ డివిజన్,కామాక్షిపురం కాలనీకి సంబంధించిన ఎస్ .సుణేహ అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేయించాలని కాంగ్రెస్ నాయకుడు పాశికంటి నాగరాజ్ తెలియజేయడంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి,ఎల్ ఓ సి ద్వారా 85 వేలు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి మంజూరు చేయించారు. మంగళవారం ఎల్ఓసి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంగా మారిందని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే మంజూరు చేస్తూ పేదలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాసికంటి నాగరాజు పాల్గొన్నారు.

## ఓటు అంటే ఇంకు చుక్క కాదు..

### వ్యవస్థను మార్చే వెలుగు చుక్క

### జల్పల్లి మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి



**పహాడిషరీఫ్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని జల్పల్లి మున్సిపాలిటీ కమిషనర్ వాణి రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎలక్షన్-2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జల్పల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని మరాఠ ఫంక్షన్ హాల్ లో ఓటు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జల్పెల్లి నుంచి మరాఠ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు ఓటుపై అవగాహన కల్పించారు. ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఓటర్లకు ఓటు విలువ గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. ప్రజాస్వామ్యం ప్రజలకు ఓటు అని పిలవబడే శక్తివంతమైన హక్కును కల్పించిందన్నారు. ఓటు అంటే ఇంకు చుక్క కాదు వ్యవస్థను మార్చే వెలుగు చుక్క అన్నారు. తప్పనిసరిగా ప్రతి ఒక్క ఓటరూ వచ్చే ఎన్నికలలో నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ కమిషనర్ వెంకట్రామ్, స్వీప్ కార్యక్రమం ఏఓ. జ్ఞానేశ్వర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి ఫర్నిచర్ అందజేత



**కారేపల్లి, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** మైనార్టీ నాయకులు గౌసిద్దిన్ ఆధ్వర్యంలో కారేపల్లి బీసీ కాలనీలోని అంగన్వాడీ కేంద్రానికి 10 కుర్చీలను వితరణగా అందజేశారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలు కుర్చీలు లేక కింద కూర్చోవడంతో విషయాన్ని తెలుసుకున్న గౌసిద్దీన్ మంగళవారం అంగన్వాడి ఉపాధ్యాయురాలు రఘుపతి సమక్షంలో విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టంటం వెంకన్న సమ్మయ్య షేక్ సద్దాం బూది ఖిలియుల్లా ఖాన్ సుజాత తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు రఘుపతి గౌసిద్దీన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏయూలో కందుకూరి జయంతి వేడుకలు

### సమాజాన్ని సన్మార్గంలో నడిపించేందుకు కృషి చేసిన మహనీయుడు




విశాఖపట్నం, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్): ఆంధ్రవిశ్వవిద్యాలయ తెలుగు విభాగం ఆధ్వర్యంలో కందుకూరి వీరేశలింగం పంతులు 176 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా కందుకూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో తెలుగు విభాగ ఆచార్యులు ఆచార్య వెలమల సిమ్మన్న ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం పంతులు ఆధునిక యుగకర్త స్ఫూర్తి ప్రదాత,మార్గ దర్శకుడు దార్శనికుడు అని తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఎంతటి కష్టానైనా ఎదుర్కొని ముందుకు నడిసిన మహనీయుడన్నారు .కందుకూరి సమాజం ఎటువైపు నడిపిస్తే అటువైపు నడిచే వ్యక్తి కాదని సమాజాన్ని తానే నడిపిన వ్యక్తి అని కొనియాడారు. సంఘ సంస్కరణ దృక్పథంతో తన జీవితాన్ని ,ఆస్థిని ప్రజలపరం చేసిన మహోన్నత వ్యక్తిత్వం గల శక్తి సంపన్నుడన్నారు. సమాజ ఉద్ధరణకు పత్రిక రంగాన్ని మించిన ఆయుధం లేదని గ్రహించిన కందుకూరి వివేకవర్ధని పత్రికను స్థాపించి దాని ద్వారా స్త్రీ జనోద్ధరణకు పాటుపడుతూ సమాజంలో ఉన్న కుళ్ళు కుతంత్రాలపై కొరడా ఝులిపించారని తెలిపారు. ఆత్మీయ అతిథిగా హాజరైన డా.వి.యస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు డా.పి.గోపాలనాయుడు మాట్లాడుతూ కందుకూరి ఒక వైపు పత్రిక రంగాన్ని మరొకవైపు రచనా రంగంతో సమాజ సంస్కరణ చేసిన అభ్యుదయ వాదన్నారు. సమాజాభివృద్ధి జరగాలంటే స్త్రీ విద్య ద్వారానే సాధ్యమవుతుందని గ్రహించి కందుకూరి వారికోసం పత్రికలు, పాఠశాలలు స్థాపించి తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడన్నారు. బాల వితంతువులకు పునర్వివాహాలు,మూఢ విశ్వాసాలపై నిరసన ప్రదర్శించే సమయంలో స్వజాతి నుండి ఎదురైన ఆటుపోట్లను ఎదుర్కొని విజయం సాధించిన ధీశాలి కందుకూరి అన్నారు. ఆయన దాదాపు 150 రచనలు చేసారని ముఖ్యంగా నాటక రంగం ద్వారా సమాజ సందేశాన్ని ఇచ్చిన స్ఫూర్తి ప్రధాత అని కొనియాడారు.సమాజంలో ఉన్న సాంఘిక రుగ్మతలపై తన గళాన్ని వినిపించటానికి కలాన్ని ఆయుధంగా చేసుకొని అందులో సఫలీకృతుల య్యారని అందుకే ఆయన జన్మదినాన్ని తెలుగు నాటకరంగ దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఆయన నాటకాలు సమాజ దిక్సూచియై నేటికి గొప్ప సందేశాన్ని అందజేస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డా.అన్నంశెట్టి ఈశ్వరమ్మ, డా.బూసి వెంకటస్వామి, డా.కట్టెపోగు రత్నశేఖర్, డా.పెండ్యాల లావణ్య, డా.ఆతుకూరి వెంకటేశ్వర్లు, పరిశోధక విద్యార్థులు స్నాతకోత్తర విద్యార్థులు అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాగిడిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి జహంగీర్ లు పాల్గొన్నారు.ఉప్పల్ ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాలులో మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి జహంగీర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. స్థానికంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండే రాగి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటించి కారు గుర్తుపై ఓటు వేయించాలని విజ్ఞప్తి చేశారు. తనను ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించినట్లుగానే రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి జహంగీర్ మాట్లాడుతూ రాగిడి లక్ష్మారెడ్డి చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించుకొని ప్రచారం చేసి గెలిపించాలని సూచించారు. రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకొని కేసీఆర్ కు బహుమతిగా ఇవ్వాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సమావేశానికి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వాసు డివిజన్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగుదేశంలో చేరిన వైసీపీ నేతలు



### సాదరంగా ఆహ్వానించిన కూటమి అభ్యర్థి మామిడి గోవిందరావు

**శ్రీకాకుళం/పాతపట్నం, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** పాతపట్నం మండలం, తిడ్డిమి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు స్వర్గీయ కొంచాడ వీరభద్రరావు కుమారుడు జగన్నాధరావు ఆధ్వర్యంలో సీనియర్ నాయకులతో పాటు 200 కుటుంబాలు ఎన్డీఏ కూటమి అభ్యర్థి మామిడి గోవిందరావు సమక్షంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని కండువా కప్పి సాదరంగా ఎంజీఆర్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంజీఆర్.మాట్లాడుతూ వ్యక్తిగతంగా నాకు స్వర్గీయ వీరభద్ర రావు లేని లోటు తీర్చలేనిదని, నా సోదరుడు జగన్నాధ రావుకు అన్ని విధాల పార్టీ తరపున నా తరుపున సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో పాతపట్నం మండలం మాజీ ప్రధాన కార్యదర్శి శివాల చిన్నయ్య, కరకవలస మన్మధరావు (మద్రి పాడు), కలమట విశ్వనాథం,డొక్క ధనుంజయ, శివాల మాణిక్యరావు,సోనాపురం మోహన్ రావు,గొర్లె రామారావు, కొల్లి తారకేశ్వరరావు కొల్లి శేఖర్ తో పాటు 200 కుటుంబాలు పార్టీలో చేరాయి. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సలాన మోహన రావు,తూలుగు తిరుపతి రావు, పాతపట్నం నియోజకవర్గం జనసేన ఇన్చార్జ్ గేదెల చైతన్య, బిజెపి సీనియర్ నాయకులు సలాన రాఘవరావు, పాతపట్నం మండల పార్టీ అధ్యక్షులు పైల బాబ్జి,అన్నెపు ఉమా మహేశ్వరరావు, శ్రీరామ్ దుర్గాప్రసాద్, సిరిపురం సందీప్ కుమార్ తలగాన నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మండు టెండలో ఉపాధి కూలీలు



- చట్టాన్ని కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం
- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్



**హన్మకొండ, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** ఉపాధి హామీ కూలీలైన హక్కు దారులకు పనులవద్ద కనీస సౌకర్యాలైన నీరు,నీడ,ప్రధమ చికిత్స బాక్సు, సకాలంలో అందించడంలో అధికారులు పూర్తిగా విఫల మవుతున్నారని, మండు టెండల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు పనులవద్ద టెంట్ (షేడ్స్) ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వ్యవహారిస్తున్నారని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ అన్నారు. మంగళవారం జయగిరి గ్రామంలో హై చెరువులో పనిచేస్తున్న కూలీలతో పని వద్ద సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ కూలీలు ఎండలో పనిచేసిన కేవలం 30 రూపాయల నుండి 40 రూపాయలు మాత్రమే వస్తున్నాయని కూలీలు అవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఇంకుడుగుంతల పనిచేసిన,నర్సరీ లో పనిచేసిన, చెరువు పూడిక తీతలో పనిచేసిన కూలీలకు నేటికి డబ్బులు రాలేదని కూలీలు వాపోయారు. కేంద్ర ప్రభుత్వం కూలీలకు నేషనల్ మొబైల్ మానిట రింగ్ సిస్టమ్, ఆధార్ యాప్, బ్యాంకు అనుసంధానం కొత్త కొత్త యాప్ లను తీసుకువచ్చి కూలీల గొంతు నొక్కుతుందన్నారు.యన్ యమ్ యమ్ ఎస్ సిస్టాన్ని పూర్తిగా రద్దు చేయాలన్నారు. పనిచేసిన పదిహేను రోజులలో కూలీ వేతనాలు అందించాలన్నారు. వడదెబ్బ తగలకుండా కూలీలకు పనులవద్ద షేడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలన్నారు. సంవత్సరంలో రెండు వందల రోజుల పనిదినాలను కల్పించి,రోజుకు ఆరు వందల రూపాయలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, రాజు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## మలక్ పేటలో ఎమ్మెల్యే ప్రచారం



**మలక్ పేట్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** ఓల్డ్ మలక్ పేట్ డివిజన్ పరిధిలోని జామా మసీద్ వద్ద ఎన్నికల ప్రచారాన్ని మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బీన్ అబ్దుల్లా బలాల చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ఎంఐఎం ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి పనులపై అవగాహన కల్పించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. మరోసారి ఎంఐఎం అభ్యర్థికి పూర్తి మద్దతు ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో భాగంగా కార్పొరేటర్ షఫీ యుద్దీన్, ఎంఐఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాములోరి కళ్యాణానికి ఆలయాల ముస్తాబు




**కారేపల్లి, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల పరిధి వెంకటియా తండా గ్రామాలలో బుధవారం జరిగే సీతారామ స్వామి వారి కళ్యాణానికి ఆలయాలు ముస్తాబవుతున్నాయి. గ్రామాలలోని ప్రజలు యువకులు ఆలయాలను అందంగా తీర్చిదిద్దుతున్నారు. కళ్యాణం మహోత్సవ సందర్భంగా కొన్ని గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. మండల కేంద్రంలోని కారేపల్లి, పరిసర అనేక గ్రామాలలో కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి.

## విజయవంతంగా ముగిసిన ఐఎన్ టిఎస్ఓ పరీక్ష



**షాద్ నగర్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** విద్యార్థులు చదువుతో పాటు ఉత్తమ ప్రతిభ కనరిభస్తే ఉత్తమ విద్యార్థులుగా అవుతారనని అన్నారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.మంగళవారం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు ఐఎన్ టి ఎస్ ఓ. పరీక్షలను నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలకు నియోజకవర్గం ఎమ్మెల్యే హాజరయ్యారు. ఇందులో భాగంగా ఎనిమిదో తరగతి చదువుతున్న బీ. ఆశ్రితకు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు లాప్టాప్ బహుమతిగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే ఇలాంటి పరీక్షల్లో ఉత్తమంగా ప్రతిభ కనపరిస్తే రాబోయే భవిష్యత్తులో మరింత తయారవ్వడానికి అవకాశాలు ఉంటాయని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చదువుతో పాటు ఇలాంటి పరీక్షలను మరెన్నో నిర్వహిస్తే విద్యార్థుల్లో మంచి ఫలితాలతో పాటు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. విద్యతోపాటు అని రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్లంపాటి శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య ఏజీఎం భాస్కర్ రెడ్డి ప్రిన్సిపాల్ ఆనంద్ డి.ఎన్.తిరుమల్ రెడ్డి, రీఛార్జ వీరేందర్ విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి



**నాచారం, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** నాచారం డివిజన్లో మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశములో పాల్గొన్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మరియు ఎన్నికల ఇన్చార్జ్ జహంగీర్ నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ డివిజన్ ప్రెసిడెంట్ మేకల ముత్యంరెడ్డి సీనియర్ నాయకులు మల్లికార్జున్ గౌడ్ మరియు ఇతర నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. రానున్న ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు చాలా ఉత్సాహంగా పనిచేస్తారని, గత ఎన్నికల్లో వచ్చిన మెజారిటీని మించిఎంపీ అభ్యర్థిని గెలిపించాలని లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. గత ఎమ్మెల్యే ఎన్నికల్లో బండారి లక్ష్మారెడ్డి కోసం కృషి చేసినట్లుగానే ఈ ఎన్నికల్లో కృషి చేయాలని కోరారు. ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా ప్రజాక్షేత్రంలో ఉండి అందరికీ అందుబాటులో ఉంటూ ఇకముందు కూడా మీకు అందరికీ అందుబాటులో ఉండి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సమస్యలపై మీ గొంతుకై పనిచేస్తానని అన్నారు.


# నామినేషన్ ల స్వీకరణపై కలెక్టర్ సమీక్ష

**ఖమ్మం, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** నామినేషన్ల ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు పకడ్బందీగా చేపట్టాలని ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు.మంగళవారం రిటర్నింగ్ అధికారి,పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో నామినేషన్ స్వీకరణ ప్రక్రియకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని, నూతన కలెక్టరేట్ లో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో పరిశీలించాల్సిన పత్రాలు, అభ్యర్థులకు అందించాల్సిన సూచనలు, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు, తదితర అంశాలను ఆయన అధికారులకు వివరించారు. లోక్ సభ ఎన్నికలలో పోటీ చేయబోయే అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడానికి ఒకరోజు ముందు ప్రత్యేకమైన బ్యాంకు ఖాతా ప్రారంభించాలని, స్క్రూటిని ప్రారంభం కంటే ముందే అఫిడవిట్ కరెక్షన్స్, డిపాజిట్ సొమ్ము, కుల ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. స్క్రూటినీ కంటే ఒకరోజు ముందే అభ్యర్థి ప్రతిజ్ఞ తీసుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ ఫారం 2ఏ, అఫిడవిట్ ఫారం 26 ద్వారా




సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. అభ్యర్థుల ప్రతిపాదకులు తప్పనిసరిగా ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఓటర్లుగా ఉండాలని, అభ్యర్థి వయసు, కులం వివరాలు నామినేషన్ పేపర్ పై నమోదు చేయాలని, రాజకీయ పార్టీల తరఫున నమోదు చేసే అభ్యర్థులు వారి డిక్లరేషన్ ఫారం సమర్పించాలని ఆయన అన్నారు. అభ్యర్థి అఫిడవిట్ ఫారం 26 లో పార్టీ పేరు, పార్లమెంటరీ నియోజకవర్గం పేరు, రాష్ట్రం పేరు, ఓటరు జాబితాలో పార్ట్, క్రమ సంఖ్య వివరాలు, పెండింగ్ క్రిమినల్ కేసులు వివరాలు, ఆస్తులు వివరాలు, అప్పుల వివరాలు, వృత్తి, విద్యార్హతలు, మొదలగు అన్ని వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థి దాఖలు చేసిన అఫిడవిట్లో ప్రతి పేజీ పై అభ్యర్థి సంతకం చేసి ఉండాలని, అఫిడవిట్ నోటరీ చేయాలని లేదా కమీషనర్/ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు ప్రమాణం చేయాలని, అభ్యర్థి ఫోటో సాఫ్ట్ కాపీ, హార్డ్ కాపీ తీసుకోవాలని అన్నారు. నామినేషన్ తీసుకున్న తర్వాత రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి అఫిడవిట్ లో అన్ని కాలంలు నింపి ఉన్నాయా, ధృవీకరించిన ఓటరు జాబితా కాపీ (అభ్యర్థి ఇతర నియోజకవర్గ ఓటర్ అయితే), ఫారం ఏ, ఫారం బీ , కుల ధ్రువీకరణ పత్రం , డిపాజిట్, ప్రతిజ్ఞ అంశాలను పరిశీలించి చెక్ లిస్ట్ జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు వీలుగా రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద సహాయక కేంద్రం ఏర్పాటు చేసినట్లు, ఎటువంటి ఇబ్బందులు రాకుండా కట్టుదిట్టంగా నామినేషన్ ప్రక్రియ సక్రమంగా జరగాలని, నామినేషన్ ప్రక్రియ లో పని చేస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశాన్ని శ్రద్ధతో పరిశీలించాలని, నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. నామినేషన్ దాఖలుకు అభ్యర్థులని రిటర్నింగ్ అధికారి ఛాంబర్ కు పంపడంలో, ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పాటించాలని, బందోబస్తు విషయంలో అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, అదనపు డిసిపి ప్రసాద రావు, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, కలెక్టరేట్ ఏవో అరుణ సూపరింటెండెంట్లు మదన్ గోపాల్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గోల్నాకలో సీతారాముల కళ్యాణం



**నల్లకుంట, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** గోల్నాక విజిటేబుల్ మార్కెట్ లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఈనెల 17వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు శ్రీ సీతా రాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు నర్సింలు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి అంతటి శ్యామ్, కోశాధికారి లక్ష్మణ్ కాక లు తెలిపారు. కళ్యాణ మహోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం సీతా రాముల వారి పల్లకి సేవ ఉంటుందని వారు తెలిపారు. దేవాలయ ఆవరణలో జరిగే శ్రీ సీతారాముల వారి కళ్యాణ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మిల్లెట్ రెస్టారెంట్ ప్రారంభించిన నటి



**హైదరాబాద్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** చిరుధాన్యాల ఆధారిత 'ఆరంభం-స్టార్ట్స్ విత్ మిల్లెట్'ను క్యూర్ ఫుడ్స్ తో కలసి నగరంలో మంగళవారం నటి రకుల్ ప్రీత్ సింగ్ ప్రారంభించారు. ఫిట్ నెస్ కు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చే రకుల్ ప్రీత్, 'ఆరంభం' కోసం బ్రాండ్ అంబాసిడర్‌గా కూడా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. ఆమె మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం క్లౌడ్ కిచెన్ ఆపరేటర్ క్యూర్ ఫుడ్స్ తో ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహిస్తుందన్నారు. తన నటన జీవితం ప్రారంభించిన హైదరాబాద్లోనే మొదటి సారిగా రెస్టారెంట్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. క్యూర్ ఫుడ్స్ వ్యవస్థాపకుడు అంకిత్ నాగోరి మాట్లాడుతూ త్వరలోనే బెంగళూరు, చెన్నైలో మరో రెండు రెస్టారెంట్లతో పాటు ఈ సంవత్సరం మరో పది క్లౌడ్ కిచెన్లు కూడా ప్రారంభిస్తామని చెప్పారు.

# కోదండ రామస్వామి ఆలయంలో పట్నం పూజలు



**హబ్సిగూడ, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** హబ్సిగూడలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి పూజలు చేశారు. ఆలయంలో మంగళవారం స్వామి వారికి బంగారు కిరీటం అలంకరణ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి పూజలు చేశారు. కార్యక్రమంలో దేవాలయం కమిటీ అధ్యక్షులు యాదవ రెడ్డి మల్లారెడ్డి కొండల్ రెడ్డి జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి అరవింద్ రెడ్డి ప్రదీప్ రెడ్డి భాను రాజిరెడ్డి, సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగి రెడ్డి శ్రావణ్ రెడ్డి,గరిక సుధాకర్ తవిడిబోయిన గిరిబాబు ఉపేందర్ రెడ్డి గణేష్ నాయక్,ధర్మేందర్ నాయక్ కరిప పవన్, విజయ్ కుమార్,రమేష్ నాయక్ రాజుఅన్న బాబు రావు రాము నాయక్ షబ్బీర్ జంగీర్ తదితరులు పాల్గొన్నారు

# ఆస్తిపన్ను చెల్లించి రాయితీ పొందండి

### ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు



**ఉప్పల్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** ఎర్లీబర్డ్ పథకాన్ని వినియోగించుకొని 5 శాతం రాయితీ పొందాలని ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు సూచించారు. ఈ నెల 30వ తేదీలోపు ఆస్తిపన్ను చెల్లించి ఐదు శాతం రాయితీ పొందాలన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరం ఆస్తిపన్ను చెల్లింపునకు సంబంధించి ఎర్లీబర్డ్ పథకాన్ని జి హెచ్ ఎం సి కమిషనర్ రోనాల్డ్ రోస్ ఆదేశాల మేరకు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని చిలుకానగర్, ఉప్పల్, రామంతాపూర్, హబ్సిగూడ డివిజన్ల ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# డిగ్రీ విద్యార్థులకు ఆరోగ్య శిబిరం



**షాద్ నగర్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** షాద్ నగర్ లో తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ పీజీ కళాశాల ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా 320 మంది విద్యార్థులకు 42 మంది అధ్యాపకులకు రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో బూర్గుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి డాక్టర్ రాఘవేందర్, డాక్టర్ జయప్రకాష్ తో పాటు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీతా స్టాఫ్ నర్స్ దీపిక శ్వేతతో పాటు కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఇందులో భాగంగానే విద్యార్థినిలకు వ్యక్తిగత పరిశుభ్రత నెలసరి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయప్రకాష్ కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం నర్సులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చితికిపోతున్న చిరు వ్యాపారులు

**ఖమ్మం, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** కార్పొరేట్ రంగం విస్తరించడం, ప్రభుత్వాల నిర్లక్ష్యం వెరసి చిరు వ్యాపారులు చితికిపోతున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు తెలిపారు, చిరు వ్యాపారులను ప్రభుత్వం ప్రత్యేక రుణాలు ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు. కొత్త బస్టాండ్ సెంటర్లో వివిధ చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్న వారి సమావేశం స్థానిక గిరిప్రసాద్ భవన్ లో మంగళవారం జరిగింది.వ్యాపారాలు సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ చిరు వ్యాపారులకు గతంలో బ్యాంకులు రుణాలు ఇచ్చేవని కానీ ఇప్పుడు ఆ ఊసెత్తడం లేదన్నారు. బిజెపి కార్పొరేట్ శక్తులకు అండగా నిలబడి చిరు వ్యాపారులను మింగేస్తున్నారని కార్పొరేట్ సంస్థలు మొత్తం వ్యాపార సామ్రాజ్యాన్ని కబళించి వేస్తున్నాయని శ్రీనివాసరావు తెలిపారు. అనేక మంది చిరు వ్యాపారులు ఇప్పటికే వ్యాపారాలను వదిలి గుమస్తాలుగా రోజు కూలీలుగా మారారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చిరు




వ్యాపారులు సంఘంగా ఏర్పడి తమ హక్కుల కోసం పోరాటాలు చేయాలని అందుకు సిపిఐ అన్ని వేళల అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు ఎస్ కె సైదా, మేకల రవి, ఎండి యూసఫ్ చిరు వ్యాపారులు నర్సింహాచారి శేఖర్, కామేష్, సాయి సికిందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్తమ్మకు ఘన నివాళులు

### మాజీ ఎంపీ పార్లమెంట్ అభ్యర్థి సీతారాం నాయక్



**డోర్నకల్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ సానుభూతి పరురాలు బాసాని ముత్తమ్మ (62) వారం రోజుల క్రితం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో గుండెపోటుతో మృతి చెందడంతో మంగళవారం మండలంలోని బూరుగుపాడు గ్రామంలో ముత్తమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన మహబూబాబాద్ పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మాజీ ఎంపీ సీతారాం నాయక్ ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ భారతీయ జనతా పార్టీ మండల మాజీ అధ్యక్షులు బాసాని నాగేష్ ను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు గుగులోత్ గణేష్, పట్టణ అధ్యక్షుడు దేవ్ సింగ్, బాసర బోయిన ఉపేందర్, మహేష్ పాల్గొన్నారు.

# వైసిపి రెబల్ గా అభ్యర్థిగా వెంకట నరసింహారావు

### పెందుర్తిలో 19న నామినేషన్ దాఖలుకు రంగం సిద్ధం

**విశాఖపట్నం, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** ఈ నెల 19న పెందుర్తి శాసనసభ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తానని, ప్రస్తుతం ఇంటింటి ఎన్నికల ప్రచారం చేస్తున్ననీ పెందుర్తి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి, విశాఖ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ఏపీ గిడ్డంగుల శాఖ మాజీ డైరెక్టర్ గుంటూరు వెంకట నరసింహారావు తెలియజేశారు. మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో ఆస్పత్రి నిర్మాణం, చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్నన్నారు. దివంగత ఎంపీ ద్రోణంరాజు సత్యనారాయణ, ఎస్.ఆర్.ఎ.ఎస్ అప్పల నాయుడు, గుడివాడ గురునాథ రావు వంటి రాజకీయ ఉద్దండులు ఎంపీలు, ఎమ్మెల్యేలుగా పెందుర్తి నియోజకవర్గంలో సేవలందించారని వారితో కలిసి ప్రజా సేవలో నిమగ్నమయ్యానని తెలిపారు. చాలా ఏళ్లుగా పెందుర్తిలో వైయస్సార్సీపి పార్టీ అభివృద్ధి కోసం ఎంతో సేవ చేశానని పార్టీలో కనీసం కార్యవర్గ పదవి కూడా ఇవ్వలేదన్నారు. తాను గత నెలలో రాజీనామా చేసానన్నారు. ప్రస్తుతం వైకాపా ఎమ్మెల్యే ఆదిప్ రాజుకు ప్రజాదరణ తగ్గిందని, ఆయన ఓటమి పాలవుతారని వైకాపా అధిష్టానికి తెలియజేశానని, అయినా నా మాటలు పట్టించుకోలేదని ఇంతే కాకుండా తాను పెందుర్తి శాసనసభకు పోటీ చేస్తానని సీటు ఇవ్వాలని కోరితే




తిరస్కరించడం జరిగిందన్నారు. సతీమణి గుంటూరు భారతి మాట్లాడుతూ గత 35 ఏళ్లుగా రాజకీయాల్లో వున్న నరసింహారావును గెలిపించాలని కోరారు. స్థానికుడు అయిన ఆయనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ఒక్క ఓటుకు ఇద్దరం సేవలు అందిస్తామని పేర్కొన్నారు. ఈనెల 19న పెందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ వేస్తామన్నారు. ప్రజలు, శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.

# కొబ్బరి తోటలో కోడిపందాలు

### లక్ష నగదు వాహనాలను సీజ్ చేసిన పోలీసులు



**రావులపాలెం, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం పొడగట్లపల్లిలో పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు పొడగట్లపల్లి గ్రామ శివారు కొబ్బరి తోట వద్ద డబ్బులు పణంగా పెట్టి కోడిపందెలు నిర్వహించుచుండ గా రావులపాలెం సిఐ వారి సిబ్బంది కలసి దాడి చేసి 40 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 1,28,400 నగదు 15 మోటార్ సైకిల్ 3 కార్లు 13 కోడి పుంజులను స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.

# ముగిసిన శ్రీమద్రామాయణ ప్రవచన సప్తాహం



**కర్నూలు, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** శ్రీమద్రామాయణం లేకపోతే మానవ జాతికి ఆదర్శమే లేదని, మానవునిగా జన్మించి ఎలా ధర్మాచరణ చేయాలో ప్రపంచానికి చూపిన పురుషోత్తముడు శ్రీరాముడని హిందీ ఉపాధ్యాయులు జి.ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆయన ఆచరించినది ప్రతిదీ ధర్మమే నన్నారు. అందుకే మూర్తీభవించిన ధర్మస్వరూపం శ్రీరామచంద్రుడని ఉద్ఘాటించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కర్నూలు నగరం, రాంబొట్ల దేవస్థానం నందు ఏర్పాటు చేసిన శ్రీమద్రామాయణ ప్రవచన సప్తాహ కార్యక్రమంలో భాగంగా ఏడవ రోజు శ్రీ రామాయణం - జగతికి సందేశం' అనే అంశంపై ప్రవచించారు. ప్రవచకులను ఆలయ కమిటీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఆలయ కమిటీ ఛైర్పర్సన్ నగరూరు దీప్తి, కార్పోరేటర్లు నగరూరు శ్రీనివాసులు, ఆలయ కార్యనిర్వహణాధికారి దినేష్, అర్చకులు గిరిశ్ శర్మ, హిందీ అధ్యాపకులు హెచ్. సీతామహాలక్ష్మి, కృష్ణ కాంత్, ఆలయ సిబ్బంది పెద్ది శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, శ్రీవారి సేవకులు మల్లేశ్, మహాలక్ష్మీ, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లిలో వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం



**అత్రేయపురం, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వేంచేసి ఉన్నా శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం పురస్కరించుకొని ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఉత్సవ అధికారి విజయ రాజు పర్యవేక్షణలో ఈనెల 18 వ తేది నుంచి 24 వ తేదీ వరకు జరుగున్న స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవముల ఏర్పాటు కోసం ఆలయ అధికారులు అర్చకులు సిబ్బంది తో చర్చలు జరిపారు.సంయుక్త కమిషనర్ ఉత్సవ అధికారి విజయ రాజు మాట్లాడుతూ స్వామి వారి కళ్యాణ మహోత్సవ ఉత్సవ ఏర్పాటు లలో ఎటువంటి లోపాలు లేకుండా భక్తులకు ఇబ్బందులు కలగ కుండా ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకుని నడక దారిలో ఫ్లోరింగ్ మ్యాట్, దాహ తీవ్రత కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.దేవుని ముందు అందరూ సమానమే హెచ్చు తగ్గులు తార తమ్యలు వంటివి ఉండవని తెలిపారు.

# కార్యకర్తలే రథ సారధులు.. అసమర్థ కాంగ్రెస్ ను తరమాలి

### బిఆర్ఎస్అభ్యర్థి నామ నాగేశ్వరరావు



**ఖమ్మం, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** ప్రతి కార్యకర్త సుశిక్షితులైన సైనికుల్లా ప్రజా క్షేత్రంలో పని చేసి, తన విజయానికి శ్రమించాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఖమ్మంలోని మమత ఆస్పత్రి ప్రాంగణంలో మంగళవారం పార్టీ పట్టణ అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన పార్టీ ఖమ్మం పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నామ మాట్లాడారు. బూత్ స్థాయి, మండల స్థాయి కమిటీలు వేసుకుని, ప్రతి ఇంటికి వెళ్ళి కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించి,చైతన్యపర్చి ఓట్లను సమీకరించాలని పేర్కొన్నారు. ప్రతి గుమ్మాన్ని సందర్శించి,అన్నదమ్ముల్లా పని చేసి తన గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యకర్తలే పార్టీ రథసారథులని, వారి కృషి వల్లనే తమకు పదవులు వచ్చాయని,వారి వల్లనే ఈ స్థాయిలో ఉన్నామని అన్నారు. కార్యకర్తలపై ఈగ వాలినా సహించేదిలేదన్నారు.పార్టీ పట్టణ అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం,మాజీ ఏఎంసీ ఛైర్మన్ ఆర్జేసీ కృష్ణ, సుడా మాజీ ఛైర్మన్ బచ్చు విజయకుమార్,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ ఖమర్, పార్టీ జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్,మోతారపు సుధాకర్,పార్టీ రఘునాథపాలెం మండల అధ్యక్షులు వీరూనాయక్, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, వలరాజు, రుద్రగాని శ్రీదేవి, జ్యోతిరెడ్డి,గాదె అమృత, ప్రసన్న, నాగండ్ల జ్యోతి, డోలే లక్ష్మీ, సరిపూడి సతీష్, రుద్ర ప్రదీప్,తోట ఉమారాణి, జశ్వంత్,రవి, మాటేటి అరుణ, ధనాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాదానికి జూపల్లి విరాళం



**కీసర, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పరిధి 10వ వార్డులో ఉన్న పంచముఖ హనుమాన్ దేవాలయంలో శ్రీ రామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవంలో నిర్వహించే అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి తన వంతుగా విరాళంగా 15 వేలు నాగారం మున్సిపల్ బిజెపి కార్యదర్శి, బిజెపి సీనియర్ నాయకులు, 10వ వార్డు నేత జూపల్లి నరేష్ విరాళంగా పదిహేను వేల రూపాయలు పంచముఖ హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు నవీన్ గౌడ్ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తడిసిన సూర్య శేఖర్ రెడ్డి, బీ.సురేందర్ రెడ్డి, స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పి జే ఆర్ స్టేడియంలో చలివేంద్రం




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** జెఆర్ స్టేడియంలో హప్ ఫౌండేషన్ ఆద్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు. క్రీడాకారులకు వేసవి కాలంలో దాహార్తి తీర్చేందుకు చందానగర్ పిజెఆర్ స్టేడియంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ తెలిపారు. పిజెఆర్ స్టేడియంలో హెూప్ ఫౌండేషన్ ఆద్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని క్రీడాకారులకు చల్లని నీటిని అందచేయాలనే ఆలోచనతో గత 9 సంవత్సరాలుగా పిజెఆర్ స్టేడియంలో చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ తెలిపారు. ఈ. కార్యక్రమంలో లయన్స్ క్లభ్ సభ్యులు తొపుగుండ మహిపాల్ రెడ్డి, మధుసుధన్ రెడ్డి, శాంతి భూషన్ రెడ్డి, రెడ్డి ప్రవీణ్ రెడ్డి, మల్లేష్ యాదవ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సాయం చేసే గుణం దేవుడిచ్చిన వరం

### గర్భిణీలకు రోగులకు పళ్ళు పాలు రొట్టెల పంపిణి



**గోకవరం, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** స్థానిక ప్రభుత్వ హాస్పటల్ వద్ద రోగులకు, గర్భిణీలకు పళ్ళు, పాలు, రొట్టెలు పంపిణి చేస్తున్నట్లు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన వ్యవస్థాపక అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా ప్రతి మంగళవారం స్థానిక ప్రభుత్వ హాస్పటల్ లో రోగులకు, గర్భిణీలకు పళ్ళు, పాలు, రొట్టెలు పంపిణి చేస్తున్నట్లు, అంతేకాకుండా గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య ఖర్చులు నిమిత్తం ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఆపదలో ఉన్న వారికి ఆర్థికంగా సహాయ పడటం దేవుడు ఇచ్చిన వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర,వరసాల ప్రసాద్, వల్లూరి జగన్నాధరావు శర్మ,హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్రీ సూరారెడ్డి,హాస్పటల్ సూపరింటెంట్ డాక్టర్ వనజ,అప్పల స్వామి, జాజుల లక్ష్మి,మకరపు చిరంజీవి,పడాల లక్ష్మణ్, కొవ్వూరి హేమంత్ రెడ్డి,వీరి శెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరి తోటలో కోడిపందాలు

### లక్ష నగదు వాహనాలను సీజ్ చేసిన పోలీసులు



**రావులపాలెం, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం పొడగట్లపల్లిలో పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు పొడగట్లపల్లి గ్రామ శివారు కొబ్బరి తోట వద్ద డబ్బులు పణంగా పెట్టి కోడిపందెంలు నిర్వహించుచుండగా రావులపాలెం సిఐ వారి సిబ్బంది కలసి దాడి చేసి 40 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 1,28,400 నగదు 15 మోటార్ సైకిల్ 3 కార్లు 13 కోడి పుంజులను స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.

## కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



**దేవరుప్పుల, ఎప్రిల్ 16 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండలం, కడవెండి గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టికి చెందిన నాయకులు పాలకుర్తి మండలకేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆద్వర్యంలో పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన యశస్విని రెడ్డి. పాల్గొన్న రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ పోతిరెడ్డి లీనా రెడ్డి,నాయకులు తోటకూరి పాండుకృష్ణ, బోనగిరి యాకస్వామి,మాజీ సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్,ఎస్సిసెల్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు,తుమ్మ రాజారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బాష్పాక బిక్షపతి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ పంతం అచ్చయ్య,ఎర్రంరెడ్డి నరేందర్ రెడ్డి,సోషల్ మీడియా డిస్టిక్ కోఆర్డినేటర్ మాసంపల్లి సాత్విక్,పసునూరి సుధాకర్, మార్నాని శీను,మాసంపల్లి భాస్కర్, మైనాల భాస్కర్, ధర గాని శ్రీనివాసు, భాషిపాక యాదగిరి, బోనగిరి భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రమేష్ కు చిరంజీవి మద్దతు



**విశాఖపట్నం, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** పొత్తు లో భాగంగా అనకాపల్లి నుంచి బిజెపి ఎంపీ అభ్యర్థిగా మాజీ రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ పోటీ చేయనున్నారు. ప్రచారంలో భాగంగా ఆయన మెగాస్టార్ చిరంజీవితో భేటీ అయ్యారు తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ ను చిరంజీవి అభినందించారు. తన మద్దతు ఎప్పుడూ ఉంటుందని ప్రజల కోసం పాటుపడే వారికి తన మద్దతు ఇస్తానని తెలిపారు.

# పంచలోహ విగ్రహాలను అందజేసిన కంబాల



**గోకవరం, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** శ్రీ రామనవమి సందర్భంగా సీతారామచంద్రుడు,లక్ష్మణ ఆంజనేయ స్వామి పంచ లోహ విగ్రహాలను ఆలయాల కమిటీ సభ్యులకు అందజేసినట్లు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధి చేయాలనే సంకల్పం తో ముందుకు వెళుతున్నట్లు, ఇప్పటికే పలు దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు,నేడు స్థానిక సీఎండీ కె ఎస్ పి వి పిన్స్ లే అవుట్ ప్రాంగణం లో నిర్వహించిన కార్యక్రమంలో సీతారామచంద్రుడు,లక్ష్మణ ఆంజనేయ స్వామి పంచలోక విగ్రహాలను దేవీపట్నం మండలం పోతవరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి పంచలోహ విగ్రహాలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేసినట్లు, గంగవరం మండలం పాతరామవరం గ్రామం లో రామాలయానికి పంచలోహ విగ్రహలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేసినట్లు,రంపచోడవరం మండలం పెద్ద భీరంపల్లి గ్రామంలో రామాలయానికి పంచలోహ విగ్రహలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేసినట్లు,గోకవరం మండలం తిరుమలాయ పాలెం గ్రామంలో రామాలయ కమిటీ సభ్యులకు పంచలోహ విగ్రహలను అందజేసినట్లు తెలిపారు. రామ నామ జపంతో ప్రాంగణం మారుమోగిందని, సీతారామచంద్రుడు,లక్ష్మణ, ఆంజనేయ స్వామి పంచలోక విగ్రహాలను మేళ తాళాలతో ఎంతో భక్తిశ్రద్ధలతో ఆలయ కమిటీ సభ్యులందరూ ట్రాక్టర్ లపై తీసుకుని వెళ్లడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి గ్రామంలోనూ కూడా హిందుత్వాన్ని నెలకొనే విధంగా పూజ కార్యక్రమాలు నిర్వహించాలని,గ్రామాల్లో ఎటువంటి పూజ కార్యక్రమాలు జరిగిన తన సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర,వరసాల ప్రసాద్, వల్లూరి జగన్నాధ రావు శర్మ,మామిడి సత్యనారాయణ,జాజుల లక్ష్మి, కొవ్వూరి హేమంత్ రామారెడ్డి,మాకరపు చిరంజీవి,పడాల లక్ష్మణ్,పాపోలు వెంకటేశ్వరి, సూరి విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాజానగరంలో 20 వేల దొంగ కోట్లు

### ఓటమి భయంతో నీచ రాజకీయాలకు తెరలేపిన వైసిపి



**కోరుకొండ, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** రాజానగరం నియోజకవర్గంలో సుమారు 20 వేల దొంగ ఓట్లు ఉన్నాయని టిడిపి, బిజెపి, జనసేన కూటిమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ ఆరోపించారు. ఇది రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకుని వెళ్లి న్యాయ పోరాటం చేస్తామన్నారు. దీనిపై ఆయన రాజానగరం తహాశీల్దార్ షేక్ అబ్దుల్ రెహమాన్ కు దొంగ ఓట్లు వివరాలతో వినతిపత్రం అందజేశారు. అనంతరం కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ విలేకర్లతో మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే ఇంటి నెంబర్ లేకుండా 2500 ఓట్లు, ఒకే వ్యక్తికి రెండు ఓట్లుగా ఉన్నవి సుమారు ఐదు వేలు, భార్యాభర్త ఉంటున్న ఇంటిలో రెండు ఓట్ల బదులుగా పది దొంగ ఓట్లుగా నమెదు జరిగాయన్నారు. రాజానగరం సమీపంలో సూర్యారావుపేటలో ఒకే ఇంటి నెంబర్ తో 144 ఓట్ల నమోదు చేశారన్నారు. వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, రెవెన్యూ అధికారులను భయపెట్టి అధికార పార్టీ నాయకులు దొంగ ఓట్లు నమోదు చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులు జనసైనికులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీళ్ల కోసం కేసీఆర్ వైపు చూస్తున్న రైతులు

### వరంగల్ బిఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్



**దేవరుప్పుల, ఎప్రిల్ 16 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండలకేంద్రంలోని తిరుమల గార్డెన్ లో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ అధ్యక్షతన దేవరుప్పుల మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,వరంగల్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వరంగల్ జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్.సుధీర్ కుమార్ మాట్లాడుతూ సాధ్యంకాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ గెలిచిందని ఆరోపించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కూడా ఒక సైనికుడిలా పని చేయాలని,నా రాజకీయ జీవితంలో కడియం లాంటి మోసకారిని నేను చూడలేదని,నాలుగు సార్లు ఓడిపోయిన కడియం ఒక్కసారి ఓడిపోయిన నన్ను విమర్శించడం సిగ్గు చేటని,కెసిఆర్ కు ద్రోహం చేశాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి,ఎంపిపి బస్వ సావిత్రి మల్లేశం,ప్రధాన కార్యదర్శి చింత రవి,బిఆర్ఎస్ నాయకులు ధరావత్ రాంసింగ్,కోతి ప్రవీణ్, అనంతోజు కృష్ణమూర్తి, ఏల సోమ సుందర్,జోగు సోమనరసయ్య, ఈదునూరి నర్సింహా రెడ్డి,తోటకూరి కిష్టయ్య,సుడిగెల హనుమంతు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేను పక్కా లోకల్: రాగిడి లక్ష్మారెడ్డి

### హబ్సిగూడ కాకతీయ నగర్ హరితవనంలో రాగిడి ఎన్నికల ప్రచారం



**హబ్సిగూడ, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ కాకతీయ నగర్ హరితవనంలో మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మార్నింగ్ వాకర్స్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హరితవనం కాకతీయ నగర్ జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ -2 మార్నింగ్ వాకర్స్ తో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. వాటి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తాను చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను పక్క లోకల్ వాడినని గత 35 సంవత్సరాలుగా ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న విషయం అందరికీ తెలుసని నన్ను ఆశీర్వదించి పార్లమెంటు పంపాలని కోరారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో పై పూర్తి అవగాహన ఉన్న రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని వాకర్స్ ను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ నగర్ హౌసింగ్ కోపరేటివ్ సొసైటీ ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, కాలేరు జై నవీన్, హబ్సిగూడ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బి.వి చారి, ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ కైలాస్పతి గౌడ్ మనోహర్ దినేష్ నాని, మధు శ్రీనివాస్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వాల్తేర్ డివిజన్ లో రైల్వే ఆర్ట్ గ్యాలరీ



**విశాఖపట్నం, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** రైల్వే 171 ఏడాది లో అడుగు పెడుతున్న సందర్భంగా వాల్తేర్ డివిజేన్ లో ఆర్ట్ గాలరీ ప్రదర్శించారు. 24 అడుగుల పొడవైన యాక్రిలిక్ పెయింట్ ఆధారిత కాన్వాస్‌ను ఆవిష్కరించారు. ఇది భారతదేశంలోని 10 జిల్లాల్లో సేవలందిస్తున్న ప్రజల సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక ఏకీకరణను హైలైట్ చేస్తుంది. విశాఖపట్నంలోని డీజిల్ లోకో షెడ్‌లో రైల్వే ఉద్యోగి మోకా విజయ కుమార్ ఈ ప్రాజెక్ట్‌ను నిజం చేయడానికి మూడు నెలల పాటు అవిశ్రాంతంగా పనిచేశారు. ఎకో రైల్వే ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ మంజుశ్రీ ప్రసాద్ కూడా రైల్వే పని, వివిధ కోణాలను మెరుగుపరచడంలో సహకరించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం పోర్ట్, వైజాగ్ స్టీల్ ప్లాంట్, నేవీ గిరిజన ప్రజలతో దాని ఏకీకరణ వంటి వారసత్వం, ప్రతిష్టాత్మక సంస్థలు పర్యాటక ప్రదేశాలు రాయగడ, కొలాబ్ రిజర్వాయర్ చిత్రకూట్ జలపాతాలు మొదలైనవి. ఆర్ట్ గ్యాలరీకి జోడిస్తూ కొత్తవలస-కిరండూల్ లైన్‌లోని కొత్తవలస-కిరండూల్ లైన్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా శివలింగాపురం సమీపంలో ఉన్న ఐకానిక్ సుందరమైన వంతెన 249ని ప్రదర్శించడంలో కాన్వస్ షీట్‌పై బొగ్గు ఆధారిత చిత్రపటం కళాత్మక వైభవాన్ని చూపిస్తుంది. ఈ సందర్భంగా వాల్తేర్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ గ్యాలరీ భారతీయ రైల్వే యొక్క చిరకాల స్ఫూర్తికి మరియు మన దేశం అంతటా సాంస్కృతిక మార్పిడి, కనెక్టివిటీని పెంపొందించడంలో దాని సమగ్ర పాత్ర కు అభినందనలు అన్నారు. డివిజన్ వివిధ రైల్వే స్థాపనలు, కాలనీలు మొదలైన వాటిలో ఇటువంటి కళాకృతులను, వారసత్వ ప్రదర్శనలను ప్రదర్శించడం ప్రారంభించిందని ఆయన తెలిపారు.

# 28 ఏళ్ళకు వెలువడిన తీర్పు

- నిందితులుగా వైసీపీ ఎమ్మెల్సీ, మండపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులు
- నిందితులకు 18 నెలలు జైలు శిక్షతో పాటు 22 వేల జరిమానా



**విశాఖపట్నం, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** దేశంలో తీవ్ర సంచలనం రేపిన 1996 నాటి శిరోముండనం కేసు లో విశాఖపట్నం కోర్టు మంగళవారం సంచలన తీర్పు వెల్లడించింది. ఐదుగురు దళితుల్ని హింసించి, ఇద్దరి కి శిరోముండనం చేసిన ఘటనలో 28 ఏళ్ల విచారణ తర్వాత మంగళవారం విశాఖపట్నం ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయమూర్తి లాలం శ్రీధర్ ఈ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో వైసీపీ ఎమ్మెల్సీ, మండపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులు సహా పలువురు నిందితులుగా ఉన్నారు. మొత్తం 10 మంది నిందితులకు 18నెలల జైలు శిక్షతో పాటు ఒకొక్కరికీ రూ.22వేల మొత్తాన్ని జరిమానా విధించారు. డిసెంబర్ 29, 1996లో ప్రస్తుత కోనసీమ జిల్లా రామచంద్రాపురం మండలం వెంకటాయపాలెంలో ఈ ఘటన చోటు చేసుకుంది. బాధితుల్లో ఒకరు మృతి చెందగా మిగతా నలుగురూ న్యాయం కోసం కోర్టుకెళ్లారు. 28 ఏళ్ల పాటు ఈ కేసు విచారణ కొనసాగగా, 148 సార్లు వాయిదా పడింది.

## రంగసాయి పల్లిలో గడప గడపకు బిజెపి



**రామదుగు, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** రాముదు మండలం రంగసాయిపల్లి గ్రామంలోని 100, 101 బూత్ లలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు గడపగడపకు బిజెపి ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 10 సంవత్సరాల మోడీ పాలనలో అభివృద్ధి పనులను ఇంటింటా వివరించారు. భారతదేశాన్ని అభివృద్ధి వైపు తీసుకుపోవాలంటే మూడవసారి మోడీని ప్రధానమంత్రి చేయాలని, ఎందుకు భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బండి సంజయ్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ బిజెపి మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కట్టా రవీందర్ రంగసాయిపల్లి బూత్ అధ్యక్షులు మునిగంటి శ్రీనివాసచారి, మండల శేఖర్, నీలం రవి, లింగంపల్లి శ్రీనివాస్, మండల కనకయ్య, మండల తిరుపతి, నీలం శ్రీరామ్, మండల అభిలాష్, యామ వెంకటేశం, యామ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సాయం



**రామదుగు, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** రామదుగు మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన ముమ్మాడి రామ భాస్కర్ పేగు క్యాన్సర్ వ్యాధితో భాదపడుతుండగా విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శ్యాం సుందర్ రెడ్డి ఆమెను పరామర్శించి ఆమె హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గోపాలరావుపేట తాజా మాజీ సర్పంచ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న వెంకట్రామిరెడ్డి, యువజన కాంగ్రెస్ చొప్పదండి అసెంబ్లీ ఉపాధ్యక్షులు మామిడి దిలీప్ కుమార్, యువజన కాంగ్రెస్ రామదుగు మండలం ఎస్సీ సెల్ నాయకులు చొప్పదండి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యాన్ని రోడ్డుపైన నిలువ చేయవద్దు



**పాలకుర్తి, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండల రైతులకు సోదరులకు ప్రజలకు పాలకుర్తి ఎస్సై సాయి ప్రసన్నకుమార్ ముఖ్య విజ్ఞప్తి చేశారు, రైతులు పండించిన వరి ధాన్యాన్ని రోడ్ల పైన ఆరబెట్ట కుండ రైతులు కల్లాల వద్ద నిలువ చేసుకోవాల్సిందిగా కోరారు, రైతులు రోడ్ల పైన వరిధాన్యం కుప్పలు పోయడం వలన తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి, కావున రైతులు ఎవరు కూడా వడ్లు ఎండబెట్టడానికి రోడ్లపైన పోయరాదు అన్నారు, రోడ్డు ప్రమాదం జరిగితే దానికి కారణమైన రైతుల పై చట్టపరమైన చర్య తీసుకోబడుతుందని దయచేసి పాలకుర్తి పోలీస్ వారికి సహకరించవలసిందిగా కోరారు.

## మారయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సై



**పాలకుర్తి, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని లక్ష్మీనారాయణ గ్రామానికి చెందిన బండిపెల్లి మారయ్య పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆయన తల్లి లక్ష్మీ సోమవారం అనారోగ్య కారణాలతో మృతి చెందగా పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి, ఎస్.హెచ్.ఓ ప్రసన్న కుమార్ ఆదేశాలతో పాలకుర్తి రెండవ ఎస్ఐ లింగారెడ్డి లక్ష్మీనారాయణ పురం గ్రామంలో లక్ష్మీ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మారయ్య కుటుంబ సభ్యులు బండిపెల్లి కొండయ్య, యాదగిరి, రమేష్ లను పరామర్శించారు. ఆయన వెంట కానిస్టేబుళ్లు శ్రీనివాస్ మాజీ గ్రామ సర్పంచ్ గిలకత్తుల సుధాకర్,బండిపెల్లి సోమనర్సయ్య తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన మాజీ ఉపసర్పంచ్

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి



**గంభీరావుపేట, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన ఆరుట్ల అంజిరెడ్డి, సిరిసిల్ల జిల్లా రెడ్డి జేఏసీ అధ్యక్షులు, మాజీ ఉపసర్పంచి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించినట్లు అరుట్ల అంజిరెడ్డి తెలిపారు.

## మా అనాధ వృద్ధులకు చేయూత




**గంభీరావుపేట, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమ నికి లయన్స్ క్లబ్ క్యాబినెట్ మెంబర్ ముత్యాల శ్రీనివాస్ రెడ్డి-లక్ష్మి దంపతులు ఆర్ధిక సహాయం అందించారు వారి వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని మా అనాధ వృద్ధాశ్రమంలోని అనాధ వృద్ధులకు భోజనంతో పాటు ఆర్థిక సహాయం అందించి వృద్ధుల సమక్షంలో వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సయ్య గౌడ్, లయన్స్ క్లబ్ సభ్యులు రామచంద్రం భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బీజేపీ కరపత్రాల పంపిణి

### బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్




**గంభీరావుపేట, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రంలో కరపత్రాల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్ బూత్ అధ్యక్షులు చిలుక ఎల్లం నాయకులు ప్రశాంత రావు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరంలో.. కూటమి అభ్యర్థిని గెలిపించుకుంటాం



**గంభీరావుపేట, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పోలవరం నియోజకవర్గంలో రోజురోజుకి ఎన్నికల వేడి మొదల ఈ క్రమంలో పోలవరం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థిని కేటాయించిన జనసేన పార్టీ సిరి బాలరాజు ఉమ్మడి అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించారు. ఆ క్రమంలో ఉమ్మడి అభ్యర్థి సిరి బాలరాజు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఐక్యమత్యంతో కూటమి పార్టీల ప్రచారాలు ముమ్మరం చేస్తాం ప్రజల సమస్యలు తెలుసుకున సమస్యలకే పోరాడుతాం రాబోయే ఎన్నికలలో గెలుపు సంకేతాలతో ఆశీర్వదించమని సిరి బాలరాజు మంగళవారం నియోజవర్గ స్థాయి టిడిపి జనసేన బిజెపి పార్టీలతో సమావేశంలో టిడిపి పార్టీ బొరగం శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో కూటమి అభ్యర్థిగా సిరి బాలరాజు సపోర్ట్ చేస్తాం నియోజవర్గ టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలతో ప్రచారాలు ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలు కష్టసుఖాలుతెలుసుకొనికష్టాలపైపోరాడుతాం ప్రజలు ఆశీర్వదించమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు జన సైనికులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై మౌన పోరాటం



**భువనగిరి, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం హైదరాబాదులో రైతు సమస్యలపై కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో. రైతు సమస్యలను వెంటనే తీర్చాలని మౌన పోరాటం జరిపినారు. రైతుల సమస్యలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము పట్టించుకోవడంలేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన రైతుల సమస్య అధ్వానంగా తయారైందని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని. నాంపల్లిలోని బిజెపి పార్టీ ఆఫీసు దగ్గర కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో మౌన పోరాటం చేస్తూ రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని. డిమాండ్ చేసినారు. రాష్ట్రస్థాయిలో బిజెపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా నుండి కిసాన్ రాష్ట్ర మోర్చా ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి. జిల్లా నాయకులు బందారపు రాములు గౌడ్. కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొత్త రామచంద్ర. కందుల తానేష జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి. బూత్ అధ్యక్షులు మందరాములు. నరేందర్. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కు ఓటు వేయడం దండగ

- విజయ సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాంలో

### బిజెపి జిల్లా అధికార ప్రతినిది సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల



కరీంనగర్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్): కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల గుండెల్లో మనసులో బిజెపి మోదీ, ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ మాత్రమే ఉన్నారని టికెట్ వస్తేనే ప్రజలకు ముఖం చూపెడతామని జనం మధ్యలోకి రానోళ్లకు , కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్పనున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. అలుగునూర్ పరిధిలోని 133,134 పోలింగ్ బూత్ లలో విజయ సంకల్ప అబియాన్ ప్రోగ్రాంను రెండు రోజులుగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశంలో ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్, ఫిర్ ఏక్ బార్ కరీంనగర్ ఎంపీ బండి సంజయే ఉండాలనే కృత నిశ్చయంతో పార్లమెంట్ ప్రజలు ఉన్నారని తెలిపారు. బిజెపి మోదీ ప్రభుత్వం పనితీరుపై ప్రజానీకం విశ్వాసం, నమ్మకంతో ఉన్నారని, అందుకే వరుసగా మూడోసారి కూడా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని ఆయన జోస్యం చెప్పారు. దేశ భవిష్యత్తు, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం బిజెపి ఆలోచన చేస్తుందని ఆ దిశగానే మ్యానిఫెస్టో ను ప్రకటించిందన్నారు. ముఖ్యంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలను ఇచ్చిందని, 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రగల్బాలు పలికి నేడు చేతులెత్తేసిందన్నారు . మహిళలకు ప్రతినెల రూ.2500, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రూ 15 వేలు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు రూ. 12 వేలు వృద్ధులు ,వితంతువులు, బీడీ కార్మికులకు రూపాయలు నాలుగు వేలు, ఇల్లు లేని పేదలందరికీ ఐదు లక్షల ఆర్థిక సాయం లాంటివి, గ్యారంటీ హామీల్లో భాగంగా ఉన్నాయని, వీటన్నింటినీ అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంద న్నారు. 6గ్యారెంటీ ల పేరుతో కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయకుండా అక్కడి ప్రజలను మోసం చేసిందని, అదే ఆరోగ్యారెంటీ హామీల పేరుతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇక్కడి ప్రజలను కూడా మోసం చేసిందన్నారు. తెలంగాణ ,కర్ణాటక పేరు చెప్పి పాంచ్ న్యాయ్ పేరుతో దేశ ప్రజలందరినీ మోసం చేయడానికి కాంగ్రెస్ సిద్ధమైందని ఆయన విమర్శించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వి పనికిమాలిన చౌకబారు రాజకీయ దీక్షలన్నారు. అధికారంలో ఉండి మంత్రిగా ఉన్న పొన్నం అభివృద్ధి కంటే ఎక్కువ అనవసరమైన రాజకీయాలపైనే దృష్టిపెట్టి పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారన్నారన్నారు. బండి సంజయ్ కుమార్ బిజెపి లక్ష్యంగా అనవసర వ్యాఖ్యలు చేస్తున్న మంత్రి పొన్నం బిఆర్ఎస్ నేతల అవినీతి ఆక్రమణలపై కరీంనగర్ లో కార్పొరేటర్ల అరెస్టుపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ అవుట్ డేటెడ్, ఎక్స్పైరీ పార్టీ అని, ఆ పార్టీకి జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటేస్తే దండగ అనే భావన ప్రజల్లో ఉందన్నారు.

# రైతులకు ఇబ్బంది కలగొవద్దు

### ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్



**గోదావరిఖని, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** రైతులకు ఇబ్బంది జరిగే అవకాశం ఉంటే తన దృష్టికి తీసుకురావాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సూచించారు. రైతు బంధువులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులను, బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరిని నేను కోరుతున్న మీరు పండించిన పంట చేతికి వచ్చిందని, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు నీళ్లు రాలేదని ఎన్ని మాయమాటలు చెప్పిన అబద్దాలు ప్రచారం చేసిన చివర ఆయకట్టు వరకు ఈ రోజు వరకు కూడా వివిధ పంటల కోసం నీళ్లు అందించి చిత్త శుద్ధితో పని చేస్తున్నామని తెలిపారు. వరి కోతలు మొదలయ్యాయని, ఐకేపీ, పీపీసీ, కేంద్రాల్లో వడ్లు కొనుగోలు సైతం ప్రారంభం అయ్యాయని, అధికారులు, మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహలు కుమ్మక్కయి తరుగు పేరిట రైతులను ఇబ్బంది చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేయడం జరుగుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే తెలియజేస్తున్నారన్నారు. ప్రతి రైతు సంతోషంగా ఉండాలి, రైతు కన్నీరు తీసుకురావాలని ప్రయత్నం చేస్తే ఎవ్వరిని వదిలి పెట్టేది లేదని, వాళ్ళను జైళ్లకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు.

# విశాఖ తూర్పులో వైసీపీ జెండా ఖాయం



**విశాఖపట్నం, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** 19వ వార్డులో 90వ రోజుకు చేరుకున్న పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం వైసీపీ ఎమెల్యే అభ్యర్థి ఎం.వి.వి.సత్యనారాయణ ఎన్నికల ప్రచారం సాగింది. రానున్న సార్వత్రిక ఎన్నికలలో విశాఖ తూర్పు నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరవేస్తామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన ద్వారానే తూర్పు నియోజకవర్గంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమని, పార్లమెంట్ సభ్యులు వైసీపీ,తూర్పు నియోజకవర్గం ఎమెల్యే అభ్యర్థి ఎం వి వి సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు 90వ రోజు మంగళవారం పెదజాలరిపేట నుండి వార్డ్ వైసీపీ ఇంచార్జి సూరాడ వెంకట లక్ష్మి దాస్ తో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఎంవివి సత్య నారాయణ మాట్లాడుతూ కూటమి కుట్రలను ప్రజలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. సాధ్యం కానీ హామీలతో చంద్ర బాబు మళ్లీ వస్తున్నాడని. ఆయనకు ఓటేస్తే పథకాలన్నీ కూడా మునిగి పోతాయని అన్నారు. వైఎస్ జగనన్నది పేదలపక్షమని. జగనన్న ప్రభుత్వానికి ఓటేస్తే జరుగుతున్న మంచి కొనసాగుతుందని పేర్కొన్నారు. 90రోజుల నుండి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూరడా దాస్, వాడమోదుల గణేష్ మహిళలు పార్టీ శ్రేణులు, అభిమానులు,పలు కార్పోరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధి నరేంద్ర మోడీ తోనే సాధ్యం



### తెలంగాణలో 10 ఎంపీ సీట్లు గెలుస్తాం

### బిజెపి పార్లమెంట్ అభ్యర్థి సీతారాం నాయక్

**డోర్నకల్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** దేశ అభివృద్ధి సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్న భారతీయ జనతా పార్టీని ఆదరించి పార్లమెంట్ ఎన్నికలలో గెలిపించాలని పార్లమెంట్ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని జైన్ భవన్ లో విలేకరుల సమావేశంలో సీతారాం నాయక్ మాట్లాడారు. భాజాపా అభ్యర్దిని ఎంపీగా గెలిపించి కేంద్రానికి పంపిస్తే నిరాటకంగా అభివృద్ధి జరుగుతుందని డోర్నకల్ పట్టణంలో రైల్వే అండర్ బ్రిడ్జి తో పాటు గార్ల డోర్నకల్ మధ్య రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు తాను మంజూరు చేయించానని గుర్తు చేశారు. పట్టణంలో ముత్యాలమ్మ గుడి ఎదుట మురికి కూపంలో ఉన్న పాత పోస్ట్ ఆఫీస్ నూతన భవనం నిర్మాణ పనులు చేయాలని పార్లమెంట్లో తన వాని వినిపించడంతో కేంద్ర అధికార బృందం వచ్చి రైల్వే పనులు ప్రారంభించారని గుర్తు చేశారు. డోర్నకల్ నుండి భద్రాచలం రోడ్డు సెక్షన్‌లో రైల్వే డబుల్ లైన్ నిర్మాణం కోసం రూ.770.12 కోట్లతో కెటాయించిందని,కేంద్ర బడ్జెట్‌లో ఈ వర్గానికి 100 కోట్ల నిధులువిడుదల చేసిందని వివరించారు. గిరిజనుల గురవు,దేవుడు సంత సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు భాజపా ప్రభుత్వ నిర్వహిస్తుందని వివరించారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో బిజెపికి లోక్సభ ఎన్నికల్లో సొంతంగా 400 సీట్లు గెలుచుకొని వరుసగా మూడోసారి అధికారంలోకి వస్తుందన్నారు. 100 కోట్ల ప్రజల ఆకాంక్ష రామాలయ నిర్మాణం చేపట్టిన భాజాపా పార్టీని ప్రజులు ఆదరించి అభ్యర్దులను గెలిపిస్తే మన సంస్కృతి సంప్రదాయలను పరిరక్షించిన వారౌతారని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భాజాపా నియోజకవర్గ ఇంచార్జీ భూక్య సంగీత, మండలాధ్యక్షులు గుగులోత్ గణేష్ నాయక్ పట్టణ అధ్యక్షుడు గూగులోత్ దేవ సింగ్, రెహామాన్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# శ్రీరామనవమికి ముస్తాబైన అమ్మపల్లి దేవస్థానం



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా, శంషాబాద్, మండల కేంద్రం లోని నర్కుడ గ్రామంలో అమ్మపల్లి శ్రీ సీతా రామచంద్రస్వామి దేవస్థానంలో అంగరంగ వైభవంగా నేడు జరగబోయే శ్రీరామనవమి వేడుకల సందర్భంగా బిఆర్ఎస్, సీనియర్,నేత,నీరటి రాజు ముదిరాజ్ స్థానిక నాయకులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. బుధవారం శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సీతారామ కళ్యాణం ఉత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని నీరటి రాజు ముదిరాజ్ తెలిపారు.శ్రీ సీతారామ కళ్యాణోత్సవం వేడుకలకు భక్తుల అధిక సంఖ్యలో వచ్చి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నానవాలా కుమార్ యాదవ్, తొంట అశోక్, హీరే కార్ శివాజీ, సందనవేల్లి శ్రీనివాస్, గుండాల విశ్వనాథం, మెండే కుమార్, బి.గోపాల్, ఎన్.జంగయ్య, కే.కిట్టు,పర్వతం, బల్వంత్, లింగం శ్రీశైలం, ఎన్.శ్రీశైలం, ఎన్.మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఐఏఎస్ కు ఎంపికైన వెలిచాల విద్యార్థి

### సరస్వతి పాఠశాలలో సంబురాలు



**రామడుగు., ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** రామడుగు మండలంలోని వెలిచాల గ్రామానికి చెందిన నందాల సాయికిరణ్ ఇటీవలి యూపీఎస్సీ పరీక్ష ఫలితాల్లో దేశంలోనే 27వ ర్యాంకు సాధించి గ్రామానికి వన్నె తెచ్చారు. వివరాల్లోకి వెళితే రామడుగు మండలం వెలిచాల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన నందాల సాయి కిరణ్ తండ్రి కాంతయ్య బొంబాయిలో పవర్ లూమ్ కార్మికునిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న క్రమంలో క్యాన్సర్ తో మరణించాడు. దీంతో తల్లి బీడీ కార్మికురాలిగా పనిచేస్తూ కూతురు స్రవంతిని, సాయి కిరణ్ ని చదివించింది. కుమార్తె స్రవంతి బాసర ఐటీలో సీటు సంపాదించి ప్రస్తుతం ఏఈఈ గా ఉద్యోగం చేస్తుంది. కాగా వెలిచాల గ్రామంలోని సరస్వతి పాఠశాలలో విద్యను అభ్యసించిన సాయికిరణ్ వరంగల్ లోని ఎన్ఐటి ద్వారా ఇంజనీరింగ్ పూర్తి చేస్తూనే యూపీఎస్సీ పరీక్షలకు హాజరై దేశంలోనే 27 వ ర్యాంకు సాధించాడు. నిరుపేద కుటుంబం నుండి యూపీఎస్సీ పరీక్షల్లో 27వ ర్యాంకు సాధించడం పట్ల గ్రామస్తులు, సరస్వతీ పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు, తోటి మిత్రులు సాయికిరణ్ ను అభినందించారు.

## ఘనంగా అంగన్వాడి వార్షికోత్సవం



**వలిగొండ, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని నర్సాపురం అంగన్వాడి కేంద్రంలో ఘనంగా అన్యువల్ డే సెలబ్రేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూపర్వైజర్ జి. వాణిశ్రీ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు, తల్లులు, బాలింతలు అంగన్వాడి కేంద్రాలను ఉపయోగించుకోవాలని అన్నారు. అంగన్వాడి టీచర్ సక్కుబాయి పిల్లలకు ఇంగ్లీషు ,తెలుగు అక్షరమాల, అంకెల పరిచయాలు, పాటలు పిల్లలతో చేయించి తల్లులకు చూపించడం జరిగినది. పిల్లలకు మూడు నెలకు ఒకసారి అసైన్మెంట్ కార్డులలో పిల్లలు చేసిన యాక్టివిటీస్ మీద స్టార్స్ గుర్తించి వారికి ప్రోగ్రెస్‌కార్డుఇవ్వడంజరుగుతుందనిఅన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా నరసమ్మ, పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి వ్యక్తి మృతి



**ధర్మపురి, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** నియోజకవర్గం ధర్మారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో గడ్డి మందు తాగి వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మిట్ట మహిపాల్ కడుపునొప్పి భరించలేక జీవితంపై విరక్తి చెంది గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.వెంటనే గమనించిన వారి కుటుంబ సభ్యులు అతడిని చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ఆసుపత్రికి తరలించగ పరిస్థితి విషమించడంతో కరీంనగర్ లోని మాధవి నర్సింగ్ హెూమ్ ఆస్పత్రిలో మరణించాడు. మహిపాల్ కు భార్య మల్లవ్వ, కుమారుడు తరుణ్ ఉన్నారు. మృతుని భార్య మల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ధర్మారం ఎస్సై టీ.సత్యనారాయణ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# స్ఫటిక లింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట

### హాజరైన ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, రాజగోపాల్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** ఇబ్రహీంపట్నం నియోజికవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని అనాజ్ పూర్ గ్రామంలో శ్రీశ్రీ స్పటిక లింగేశ్వర స్వామి మరియు అభయాంజనేయ, గణపతి,సుబ్రమణ్యస్వామి, ధ్వజస్తంబ నూతన దేవాలయ ప్రారంభం మరియు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి ఆహ్వానం మేరకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, భువనగిరి కాంగ్రేస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, తెలంగాణ రోడ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి హాజరై స్థానిక ఎంపీపి బుర్ర రేఖ మహేందర్ గౌడ్, జడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్ స్థానిక సీఐ అంజిరెడ్డి తో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అతిథులకు ఘన స్వాగతం పలికి వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు , యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాములోరి కళ్యాణానికి ముస్తాబైన ఆలయాలు



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** శ్రీ రామ నవమిని పురస్కరించుకోని సీతారాముల కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు దేవాలయాలు ముస్తాబైయ్యాయి. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ మార్కండేయనగర్‌లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో శ్రీరామ నవమిని పురస్కరించుకోని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేశారు. దేవాలయాన్ని వివిధ రకాల పూలు, విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా కమిటి సభ్యులు తగు చర్యలు తీసుకుంటున్నారు. భక్తులు అధిక సంఖ్యలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హజరై స్వామి వారిని దర్శించుకోని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## మణికొండలో దావత్ ఈద్ మిలాప్

### హజరైన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డి



**మణికొండ, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** ప్రజలు ఐక్యమత్యంతో ఉంటూ ఒకరి పండుగలను మరోకరు గౌరవించుకోని ఆనందోత్సవాల మధ్య పండుగలను జరుపుకోవాలని చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి అన్నారు. రగండిపేట మండలం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మహబూబ్ కన్వెన్షన్ హాలులో దావత్ ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు.మైనార్టీ అధ్యక్షులు షేక్ హాజీ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హజరైయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు క్రమ శిక్షణను అలవర్చుకుంటూ చక్కగా మెలగాలన్నారు.అన్ని వర్గాల ప్రజలు పండుగలను కలిసిమెలిసి జరుపుకుంటారని ఇది వారిలోని మతసామరస్యాన్ని చాటుతుందన్నారు.ఏ పండుగ జరిగిన కూడా శాంతిపూర్వక వాతావరణంలోనే జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## అవార్డులు భాధ్యతలను పెంచుతాయి

### డా.ఎర్రం పూర్ణశాంతి గుప్తా



**బాలాపూర్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** సమాజంలో మనం చేసిన సేవలను గుర్తించి పొందే అవార్డులతో మరింత భాధ్యత పెరుగుతుందని శ్రీ సాయి శాంతి సహాయ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు డా ఏర్రం పూర్ణశాంతి గుప్తా అన్నారు. ఉజ్వల సాంస్కృతిక, సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం బొగ్గులకుంట లోని తెలంగాణ సారస్వత పరిషత్ లో జరిగిన ఉగాది నంది పురస్కారాలు 2024 లో ఆమె అందించిన సేవలకు గుర్తింపుగా నిర్వాహకులు ఉజ్వల ఉగాది నంది పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డా వకులాభరణం కృష్ణ మోహన్ రావు, అజయ్ కుమార్, ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞ శర్మ, కేరళ జ్యోతిష్య నిపుణులు శివ నరసింహన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.




పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని పసుమాముల గ్రామంలో ప్రభుత్వ సూచనల మేరకు ఓటర్లకు అవగాహన(ఎస్వి ఈఈపి) కార్యక్రమంలో భాగంగా ర్యాలీ, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రవీందర్ రెడ్డి,మున్సిపల్ సిబ్బంది, మెప్మా రిసోర్స్ పర్సన్స్, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.
*-అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):*

# కార్యకర్తలను గుండెల్లో పెట్టి చూసుకుంటా

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**పెబ్బేరు, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్క కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.23న నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి నామినేషన్ వేస్తున్న సంధర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నారు. కావున కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. మంగళవారం పెబ్బేరు,శ్రీరంగాపూర్ ఉమ్మడి మండలాల కార్యకర్తలతో పెబ్బేరు వల్లపురెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తెలుసుకొని గ్రామ కమిటీలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ అప్పుడు రాజీవ్ చౌరస్తాలో ఏ మాటైతే చెప్పిననో ఇప్పుడు కూడా అదే మాట చెప్తున్నా ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ లోకి వచ్చే వారెవరైతే ఉన్నారో వారు మన పార్టీకోసం నిజాయితీగా పని చేస్తారు. నమ్మకంగా ఉంటారని మీకు నమ్మకం కలిగితేనే గ్రామం,మండలం, పట్టణం ఏదైనా సరే పూర్తి నమ్మకంతో నా దగ్గరికి తీసుకొస్తే పార్టీలో చేర్చుకుంటా ఎంపీ ఎన్నికల్లో మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించడానికి కార్యకర్తలు అందరూ కృషి చేయాలి.నేను మంగళంపల్లి గ్రామంలో ఓటేస్తా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అచ్చంపేట నియోజకవర్గంలోని కోటారెడ్డిపల్లె గ్రామంలో మల్లు రవి



అన్నకు ఓటేస్తాడు,ఎంపీ ఎన్నికల్లో భారీ మెజారిటీ ఇస్తేనే రానున్న లోకల్ బాడీ ఎలక్షన్లలో బీజేపీ,బీఆర్ఎస్ గాలిలో కలిసిపోతాయి.ప్రస్తుతం పెబ్బేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. కాబట్టి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కాంగ్రెస్ లీడర్లు ప్రొటోకాల్ పాటిస్తూ నిబంధనలను అనుసరిస్తూ రైతులకు కావల్సిన అన్ని సౌకర్యాలను దగ్గరుండి చూసుకోవాలని తెలిపారు.రైతులకు ఎలాంటి సమస్య ఉన్న నాకు తెలియజేస్తే కలెక్టర్,జేసీ తదితర అధికారులతో మాట్లాడి ఇబ్బంది లేకుండా చూస్తానని,గోదాములో అగ్ని ప్రమాదం జరిగి 12.80 లక్షల గన్నీ బ్యాగులు కాలిపోవడానికి కారణమైన వారి గురించి పెబ్బేరు చౌరస్తాలో ఛాయ్ డబ్బా దగ్గర ఎరవరినడిగినా ఆ పుణ్యాత్ముల పేరు చెబుతారు. రైతులకు ఆ గన్నీ బ్యాగుల ఇబ్బంది కూడా లేకుండా జాగ్రత్తలు తీసుకుంటామని,ఇంకో సన్యాసి రెండ్రోజుల కింద ప్రెస్ మీట్ పెట్టి నీళ్లే లేవని,కరువు రావడానికి కాంగ్రెస్ పార్టే కారణమని అబద్దాలు చెబుతున్నాడు వర్షపాతం తక్కువగా ఉంది.కృష్ణా నదిలో ఎన్నికలకు ముందు నీళ్లుండె కానీ అప్పటి వ్యవసాయశాఖ మంత్రి నీతులు చెప్పాల్సిన అవసరం లేదని,ఆయన కావాలని మోటార్లు పెట్టి కేఎల్ఐ నుండి అట్లా అట్లా తిరుగుకుంటూ కెనాల్స్, అక్కడి నుంచి నదిలోకి విడిచి నీళ్లన్నీ నాశనం చేసింద్రు, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నీ అబద్దాల కోరు. పెబ్బేరు సంత మీద కేసు. వనపర్తిలో ల్యాండు మీద కేసు. గండిపేట కేసు ఇట్లా అన్నీ ఇలాంటివే ఉన్నాయి.నోరు తెరిస్తే అబద్దాలు చెబుతాడు.అన్నీ ఇలాంటివి చేస్తవు కనుక వనపర్తి ప్రజలు నిన్ను తిరస్కరించింద్రు బహిష్కరించింద్రు. ఇంక నువ్వు మూట ముల్లె సర్దుకొని వనపర్తిని విడిచిపెట్టి పోవాలె అని ఆయన విమర్శించారు.కార్యక్రమంలో పెబ్బేరు ఉమ్మడి మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఈసీ నిబంధనల మేరకు వరంగల్ సిపి ఆదేశాలతో పాలకుర్తి కొడకండ్ల, పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సై లు సీఆర్‌పీఎఫ్ బలగాలతో కలిసి పాలకుర్తిలో పలు వాహన తనిఖీలు నిర్వహించారు. పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి
*-పాలకుర్తి, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):*

# ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష..

### వర్చ్యువల్ గా హాజరైన జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున

**విశాఖపట్నం, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** ఎన్నికల సన్నద్ధత ఇతర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆన్ లైన్ విధానం ద్వారా మంగళవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. వివిధ అంశాలపై సమీక్షించారు. విశాఖపట్టణం జిల్లా కలెక్టరేట్ వీసీ హాలు నుంచి జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున, ఎంసీసీ నోడల్ అధికారి సీఎం సాయికాంత్ వర్మ, జేసీ కె. మయూర్ అశోక్, ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ వర్చ్యువల్ గా సమావేశంలో భాగస్వామ్యమయ్యారు. సీజర్స్ పై దృష్టి సారించాలని, తనిఖీలను విస్తృతం చేయాలని సీఈవో సూచించారు. సాధారణ పౌరుల నుంచి జప్తు చేసిన నగదును గ్రీవెన్స్ కమిటీ ద్వారా పరిశీలించి సంబంధిత ఆధారాలను సరిచూసి తిరిగి చెల్లించాలని చెప్పారు. ఆర్వోలు, ఏఆర్వోల ఖాళీల సర్దుబాటును త్వరితగతిన చేయాలన్నారు. ఫాం-12డి కి సంబంధించిన రోజువారీ నివేదికలు పంపించాలని పేర్కొన్నారు. కౌంటింగ్ సెంటర్లకు సంబంధించి ప్రపోజల్స్ పంపించాలని, తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు.



కౌంటింగ్ పరిశీలకులు, అదనపు ఏఆర్వోల నియామకం తదితర అంశాల గురించి సీఈవో ఈ సందర్భంగా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. పోలింగ్ మెటీరియల్, సిబ్బంది కేటాయింపు తదితర అంశాలను సమీక్షించిన ఆయన పలు అంశాలపై సూచనలు చేశారు. హోర్డింగులకు సంబంధించి అనుమతులు ఉన్నదీ లేనిదీ మరొక సారి తనిఖీ చేయాలని, ప్రీ సర్టిఫికేషన్ తీసుకోని వాటిపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. వెబ్ కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్ల ఏర్పాటు తదితర ప్రక్రియల్లో జాగురూకత వహించాలని సూచించారు.ఈ సమావేశంలో వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, ఆర్వోలు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** పార్లమెంటు ఎన్నికలను సమర్థ వంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్,శశాంక్ తెలిపారు. మంగళవారం రాజేంద్రనగర్‌లోని తహసిల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపీ ఎన్నికలలో ప్రజలందరూ స్వచ్ఛందంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు.ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు అనేక కార్యక్రమాలను విస్తృతం చేస్తున్నామన్నారు.ఈ నెల 18వ తేదీ నుంచి 26వ తేదీ వరకు చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన నామినేశన్‌లు రాజేంద్రనగర్ ఎమ్మార్వో కార్యాలయంలో స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ నెల 27వ తేదీ నుంచి 29వ తేదీ వరకు విత్ డ్రా చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. మే 13వ తేదీన ఎన్నికలు ఉంటాయని, జూన్ 4వ తేదీన కౌంటింగ్ ఉంటుందని తెలిపారు.అదనంగా ఈవీఎంలు అందుబాటులో ఉంచుతామన్నారు. చేవెళ్లలోని ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు జరుగుతుందని స్పష్టం చేశారు.చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గంలో ఎన్నికల కోసం సర్వం సిద్ధం చేశామన్నారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్,తదితరులు ఉన్నారు.

### సేవాభావం అలవర్చుకోవాలి..

# నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ విజయ రాణి

**తాండూరు, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** వైద్యరంగంలో నర్సింగ్ వ్యవస్థ అత్యంత కీలకం కావున సేవా భావం అలవర్చుకోవాలని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ విజయ రాణి నర్సింగ్ విద్యార్థినిలకు సూచించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ విజయ రాణి అధ్యక్షతన క్యాపింగ్ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మూర్తి, డాక్టర్లు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి నర్సింగ్ విద్యార్థినిలకు క్యాపింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ మూర్తి మాట్లాడుతూ. వైద్య వృత్తి పవిత్రమైనదని, సేవ చేసే మహోన్నత వృత్తిగా నర్సింగ్ విద్యను స్వీకరించాలన్నారు. నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ విజయ రాణి మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభా నేపథ్యంలో నర్సింగ్ సిబ్బంది సేవలు అత్యవసరమని గుర్తు చేశారు. కావున నర్సింగ్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిలు నర్సింగ్ కళాశాలలో తోటి విద్యార్థినిలతో స్నేహభావంగా ఉంటూ, సేవాభావం అలవర్చుకుంటూ నర్సింగ్ విద్యను అభ్యసించి ఉన్నత స్థానంలో ఉంటారని ఆకాంక్షించారు. వైద్య వృత్తిలో ఉండే నర్సింగ్ సిబ్బందికి సమాజంలో గౌరవం పెరుగుతుందన్నారు. కాంతులతో వెలిగే దీపంలా నర్సింగ్ విద్యార్థినిలలో ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



నర్సింగ్ విద్యార్థినిలు తెల్ల కోట్, క్యాపింగ్ ధరించడంతో విద్యార్థినిలలో నూతన ఉత్సాహం నెలకొంది. నర్సింగ్ విద్యార్థినిలు వివిధ సంస్కృతిక కార్యక్రమాలతో ఆనందంగా ఉత్సాహంగా గడిపారు. తాండూరు పట్టణ కేంద్రంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఏర్పాటు కావడంతో తాండూరు నియోజకవర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. స్థానికంగా నర్సింగ్ విద్యను అభ్యసించాలనే విద్యార్థినిలకు మంచి అవకాశం లభించిందని సంతోషం వ్యక్తం పరుస్తున్నారు. దీంతో నిరుద్యోగులకు భవిష్యత్తులో ఉపాధి అవకాశం లభిస్తుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది, సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఒసేయ్ అరుంధతి లిరికల్ ట్రాక్ విడుదల

**హైదరాబాద్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** వెన్నెల కిషోర్, కమల్ కామరాజు, మోనికా చౌహాన్ ప్రధాన పాత్రల్లో వస్తున్న 'ఒసేయ్ అరుంధతి' సినిమా నుంచి బిగ్ అప్ డేట్ ఇచ్చారు మేకర్స్. ఒసేయ్ అరుంధతి సినిమా టైటిల్ సాంగ్ ఇప్పటికే వింక్ మ్యూజిక్, జియో సావన్ తదితర ప్లాట్ ఫారాల్లో హల్చల్ చేస్తోంది. ఇప్పుడు ఈ చిత్ర బృందం ఒసేయ్ అరుంధతి టైటిల్ సాంగ్ లిరికల్ వీడియోను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మంగళవారం తెలిపింది. బుధవారం విడుదలయ్యే లిరికల్ వీడియోకి సంబంధించిన పోస్టర్ ను చిత్ర బృందం ఆవిష్కరించింది. డైరెక్టర్ విక్రాంత్ కుమార్ మాట్లాడుతూ.. ఎంతో క్యాచీగా ఉండే ఈ పాట అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని తెలిపారు. హీరోయిన్ మౌనిక చౌహాన్ మాట్లాడుతూ.. ఈ పాట తనకు ఎంతో నచ్చిందని.. ఎన్ని సార్లు విన్నా మళ్లీ మళ్లీ వినాలనిపిస్తోందని అన్నారు.




### 72 క్వార్టర్ల బాధితుల పట్ల..

# పాలకులు విజ్ఞతతో వ్యవహరించాలి

### క్వార్టర్ల బాధితుల సంఘం నాయకుల డిమాండ్


**గోదావరిఖని, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** ప్రజా వ్యతిరేక, ప్రజా కంఠక పాలన చేసిన వారంతా మట్టికరిచి పోయారని, 72 క్వార్టర్ల బాధితుల పట్ల పాలకులు విజ్ఞతతో వ్యవహరించాలని, 72 క్వార్టర్ల బాధితుల సంఘం నాయకుల డిమాండ్ చేశారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రోడ్డు విస్తరణలో క్వార్టర్లను కోల్పోతున్న 72 మంది బాధితుల తరుపున తోట వేణు మాట్లాడారు. న్యాయం తమవైపు ఉన్నందున కోర్టులు కూడా కార్మికుల పక్షాన నిలిచిందని అన్నారు. సింగరేణి యాజమాన్యం స్టే రాకుండా కేవిట్ వేసిన హైకోర్టు సింగరేణి కార్మికుల పక్షాన నిలిచి రెండు నెలల వెసులుబాటు కల్పించిందని అందుకు హైకోర్టుకు ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు విస్తరణ పేరుతో సింగరేణి కార్మికుల క్వాటర్లను కూల్చాలని మతిలేని పనులకు పూనుకోవడం పాలకుల తప్పిదానికి నిదర్శమన్నారు. ఆర్జీ వన్ జియం కూడా పాలకులకు తలొగ్గి కార్మికుల క్వాటర్లను కూల్చాలని నిర్ణయం తీసుకోవడం నోటీసులు పంపడం సిగ్గుచేటని అన్నారు. ఇక్కడి ప్రజాప్రతినిధి మతిలేని పనులకు ఆలోచనలు చేస్తూ క్వాటర్ల కూల్చివేత, ఓల్డ్ అశోక్ కూల్చివేత, జీపీపీపీపీజీ కూల్చివేతలకు పాల్పడుతూ రామగుండలో ప్రజా పాలనకు బదులు ప్రజా కంఠక పాలన చేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి పేరుతో ఇండ్లపై పడితే మాత్రం ఊరుకోమని తరిమి తరిమి కొడతామని ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. అవసమైతే



72 మంది భాదితులందరం కలిసి పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజవర్గాల్లో బస్సు యాత్ర చేపట్టి దొంగలకు ఓటు వేయొద్దని ప్రచారం చేపడుతామని హెచ్చరించారు. ఈ విషయంలో జియం అనవసరంగా ఇరుక్కోని బలికావద్దని సలహా ఇచ్చారు. 72 క్వాటర్ల భాదితులకు పూర్తి న్యాయం జరిగేవరకు మా పోరాటం ఆగదని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఓల్డ్ అశోక్ థియేటర్ బాధితుడు వేముల అశోక్, 72 క్వాటర్ల భాదితులు రాంబాబు, రామస్వామి, శంకర్, మాదాసి లక్ష్మయ్య, శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వంత గూటికి చేరిన ఎంపిటిసి రాంరెడ్డి

### మాజీ సర్పంచ్ ఉప్పల్ రెడ్డి



**వలిగొండ, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** వలిగొండ మండలంలోని ముద్దాపురం కు చెందిన మాజీ సర్పంచ్ ఉప్పల్ రెడ్డి, వేములకొండ ఎంపిటిసి సామ రాం రెడ్డి అసంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లో చేరారు. మంగళవారం తిరిగి తన అనుచరులతో భారీ సంఖ్యలో భువనగిరిలో నిర్వహించిన పార్లమెంట్ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఆయన సుమారుగా 200 మందితో స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్, జడ్పిటిసి వాకిటి పద్మా అనంత రెడ్డి, పాశం సతి రెడ్డి, కేశిరెడ్డి నీరజారెడ్డి,పల్లెర్ల సుధాకర్, పులిపలుపుల రాములు, వెంకట్ రెడ్డి, సామ చంద్రారెడ్డి, సూదిని నర్సింహా, సామ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కవాడుపల్లిలో రాములోరి కళ్యాణం



**అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని స్వయంభు శ్రీ శ్రీ కోదండ రామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం నేడు( బుధవారం) సాయంత్రం ఆలయ ఆవరణలో కళ్యాణ వేదికయందు అంగరంగ వైభవంగా నిర్వహించబడునని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి కోరారు .తదనంతరం శ్రీ రామభక్త సమాజం బండ్లగూడ బజనమండలిచే హనుమంత సేవపై స్వామివారి ఊరేగింపు నిర్వహించబడునని, గురువారం 18 న స్వామివారి రథోత్సవం ప్రత్యక్ష లంకా దహనం జరుపబడునని దేవాదాయ ధర్మాదాయ కమిటీ, ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు తెలిపారు.

# వైభవంగా ముస్తాబైన భద్రాచలం

## నేడు సీతారాముల కళ్యాణం

- రేపు వైభవంగా మహా పట్టాభిషేకం
- ఉదయం 10.30 గంటల నుండి 12.30 గంటల వరకు కళ్యాణ తంతు
- పట్టు వస్త్రాలు సమర్పించనున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి



**భద్రాచలం, ఏప్రిల్ 16(నిఘా న్యూస్):** శ్రీరామనవమికి భద్రాచలం ముస్తాబైంది. సీతారాముల కళ్యాణం మిథిలా స్టేడియంలోని శిల్పకళా శోభిత కళ్యాణ మండపంలో బుధవారం అంగరంగ వైభవంగా జరగనుంది. కళ్యాణ తంతు ఉదయం 10.30 గంటలకు ప్రారంభమై 12.30 గంటలకు ముగుస్తుంది.ప్రతి సంవత్సరం ప్రభుత్వం తరపున స్వామి వారి కళ్యాణానికి ముఖ్యమంత్రి ముత్యాల తలంబ్రాలు,పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.ఈసారి పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కోడ్ ఉండటంతో తెలంగాణ ప్రభుత్వం తరపున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి స్వామి వారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. మంగళవారం మధ్యాహ్నమే ఆమె భద్రాచలం చేరుకున్నారు. ఈసారి కళ్యాణం తిలకించడానికి పెద్ద ఎత్తున భక్తులు భద్రాచలం తరలి వస్తారని అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అన్ని శాఖలు కలిపి సుమారు 1500 మంది సిబ్బంది కళ్యాణ విధులు నిర్వహిస్తున్నారు. చలువ పందిల్లు,చాందిని వస్త్రాలు, రంగు రంగుల విద్యుత్ దీపాలు, స్వాగత ద్వారాలతో భద్రాద్రి క్షేత్రంను అలంకరించారు. ముఖ్యంగా భక్తులకు వసతి,తాగునీరు, పారిశుధ్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎండోమెంట్, సమాచార శాఖ కమిషనర్ హనుమంతరావు, కలెక్టర్ ప్రియాంక అలా, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్, ఎస్పీ రోహిత్ రాజ్, రామాలయం ఈఓ రమాదేవి ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ పర్యవేక్షిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం స్వామి వారి కళ్యాణం టికెట్లు దేవస్థానం సీఆర్ఓ కార్యాలయం, భద్రాచలం ఆర్డీఓ కార్యాలయంలో అందుబాటులో ఉంచారు. అలాగే ఆన్లైన్లో కొనుగోలు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. స్వామి వారి తలంబ్రాలు, ప్రసాదాలు పంపిణీకి ప్రత్యేక కౌంటర్లు, అత్యవసర చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలకు ప్రత్యేకంగా బెడ్లు అందుబాటులో ఉంచారు.కళ్యాణం తిలకించడానికి మండపాన్ని 24 సెక్టార్లుగా ఏర్పాటు చేశారు.ప్రతి సెక్టార్ కు ప్రత్యేక అధికారులను నియమించారు. అలాగే భద్రాచలం వచ్చే భక్తులకు సమాచారాన్ని అందించేందుకు 25ప్రాంతాల్లో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేశారు. అత్యవసర వైద్య సేవలు అందించడానికి 10అత్యవసర కేంద్రాలతో పాటు 5అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచారు. స్వామివారి తలంబ్రాలు పంపిణీకి 60కౌంటర్లు, ప్రసాదాలకు కౌంటర్లు 19ఏర్పాటు చేశారు. టీఎస్ఆర్టీసీ ద్వారా అదనపు బస్సులు నడుపుతున్నారు. స్వామి వారి కళ్యాణం, పట్టాభిషేకం తిలకించడానికి వచ్చే భక్తుల కోసం మినీ బస్సులు, బ్రిడ్జి పాయింట్ బస్టాండ్ నుండి ఏర్పాటు చేశారు. ట్రాఫిక్‌కు అవాంతరం ఏర్పడకుండా పట్టణంలోని పలు ప్రాంతాలలో వాహనాలకు పార్కింగ్ సౌకర్యం కల్పించారు. భక్తుల ఇంటివద్దకే తలంబ్రాలు పంపిణీ చేయడానికి టీఎస్ఆర్టీసీ, పోస్టల్ శాఖలు ముందుకు వచ్చాయి.

బ్రహ్మోత్సవాలలో భాగంగా కళ్యాణం జరిగిన మరుసటి రోజు గురువారం శ్రీ స్వామి వారికి కళ్యాణం జరిగిన వేదిక పైనే మహా పట్టాభిషేకం వైభవోపేతంగా నిర్వహించనున్నారు. పట్టాభిషేకం కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ పాల్గొని స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించ నున్నారు.

## రిజిస్ట్రేషన్ల కోసం... మధ్యవర్తుల అవసరం లేదు

- డాక్యుమెంట్ రైటర్ ల వద్దకు వెళ్లవద్దు
- లబ్ధిదారుడే నేరుగా డాక్యుమెంట్ రాసుకోవచ్చు
- వైరా సబ్ రిజిస్ట్రార్ కరుణ



**ఖమ్మం/ వైరా, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకునేవారు నేరుగా రిజిస్ట్రార్ కార్యాలయం సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ఎలాంటి మధ్యలో డాక్యుమెంట్ రైటర్ ను ఆశ్రయించ వలసిన అవసరం లేదని వైరా సబ్ రిజిస్ట్రార్ కరుణ తెలిపారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ కరుణ మాట్లాడుతూ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి సంబంధించిన ఎలాంటి రిజిస్ట్రేషన్ అయిన అవి నేరుగా చేసుకునే విధంగా అవకాశం ఉందని దానిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మధ్యలో ఎవరిని నమ్మి ఎవరు వద్దకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిన అవసరం లేదని నేరుగా వచ్చి రిజిస్ట్రేషన్ చేయాలి ఏ విధంగా చేయాలి అని రిజిస్టర్ కార్యాలయంలో అడిగి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. డాక్యుమెంటేషన్ చేయవలసిన అవసరం లేదని ఎలాంటి వ్యక్తులు మీ వద్దకు వచ్చి రిజిస్ట్రేషన్ సంబంధించి మాయ మాటలు చెప్పి మిమ్మల్ని మోసం చేయాలని చూస్తే వారి వివరాలు నేరుగా మాకు ఇవ్వాలని ఆమె తెలిపారు. ప్రజల ముఖ్యంగా గమనించవలసింది సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సంబంధించి మేము అన్ని పనులు చేస్తాము డాక్యుమెంటేషన్ మేమే చేయాలి అని ఎవరైనా చెప్పినా అలాంటి వారి మాటలు అసలు నమ్మొద్దని తెలిపారు.

## నామినేషన్ల ప్రక్రియకు... మూడు అంచెల బందోబస్తు

### రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్



**గోదావరి ఖని, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు మూడు అంచెలా పటిష్ట పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేపట్టామని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీని వాస్ తెలిపారు. మంగళవారం రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పెద్దపల్లి డిసిపి చేతనతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ నామినేషన్స్ ప్రక్రియలో చేయవలసిన భద్రత ఏర్పాట్లను, ఎంట్రెన్స్, ఎగ్జిట్ దారులు, పార్కింగ్ ఏర్పాటు, మీడియా పాయింట్ ఏర్పాట్లలను పరిశీలించారు. ఈ సంద ర్భంగా సిపి మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18నుంచి ఏప్రిల్ 25వరకు జరుగుతుందని, రిటర్నింగ్ అధి కారి చాంబర్‌ను సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేయడం జరి గిందన్నారు.ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని దానికోసం సెంట్రల్ ఫోర్స్, అర్మడ్, సివిల్ ఫోర్స్ తో మూడు అంచెలా భద్రత ఏర్పాటు చేయడం జరిగింది అని సీపీ తెలిపారు.కమిషనరేట్ వ్యాప్తంగా ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు, అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీస్ పరంగా అవసరమైన అన్ని భద్రతా చర్యలు, పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేశామన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని రిటర్నింగ్ అధికారి చాంబర్ నుండి 100మీటర్ల పరిధిలో ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, పెద్దపల్లి సీఐ కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి,ఎస్ఐ లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

## దళిత వ్యతిరేకి వైసిపి

### దళితుల ఆత్మగౌరవం నిలిపిన తీర్పు



**గోకవరం, ఏప్రియల్ 16 (నిఘా న్యూస్):** దళితుల ఆత్మగౌరవం నిలిపిన తీర్పు. 28 సంవత్సరాల తర్వాత అనేక పోరాటాల ఫలితంగా వెంకటాయపాలెం శిరోమండన బాధితుల కున్యాయం జరిగింది. ఈరోజు 1996డిసెంబర్ 26న దళిత యువకులకు శిరోమండనం చేసించిన ప్రస్తుత వైకాపా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆయన అనుచరులకు విశాఖపట్నం ఎస్సీ ఎస్టీ కోర్ట్ 18నెలల జైలు,రెండు లక్షలు యాభై వేలు జరిమానా విధించడం పట్ల రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టా వరప్రసాద్, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ ఎస్ వినోద్, పచ్చిపాల సంపత్ కుమార్ హర్ష వ్యక్తం చేశారు. మంగళవారం విశాఖపట్నం కోర్టు వద్ద వారు విలేకరులతో మాట్లాడుతూ సుదీర్ఘ పారాటం తర్వాత దళితులకు న్యాయం జరిగిందని వారు హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు. వైసిపి పార్టీ దళిత వ్యతిరేక పార్టీ అని దళితులకు శిరోమండనం, గాయపర్చిన తోట త్రిమూర్తులను, దళిత యువకుడు డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసిన ప్రస్తుత ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్‌ను కాపాడేది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్నారు. తన రాజకీయ పలుకుబడితో ఎంత కాలం కాలయాపన జరిగిన కోర్టులు మాత్రం న్యాయం పక్షాన తీర్పు నివ్వడం పట్ల వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎస్.సి. ఎస్.టి అత్యాచారం చట్టం ప్రకారం ఐదు సంవత్సరాలు శిక్ష పడి ఉంటే సంపూర్ణ న్యాయం జరిగి ఉండేదని వారు అభిప్రాయ పడ్డారు .రాబోయే ఎలక్షన్ లో వైసీపీ ప్రభుత్వాన్ని దళితులందరూ వ్యతిరేకించాలని పిట్టా వరప్రసాద్ పిలుపు నిచ్చారు.

## ఊటూరు సొసైటీ అవినీతిపై విచారణ

### ఊటూరు సొసైటీ అక్రమాలపై ఫిర్యాదులు



**కరీంనగర్, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం ఊటూరు సొసైటీ పరిధిలో (లక్ష్మీపూర్) అసిస్టెంట్ రిజిస్ట్రార్ రాజు విచారణ చేపట్టారు. మొదటగా ఫిర్యాదు చేసిన పాలకవర్గ సభ్యుల నుండి వివరాలను లిఖిత పూర్వకంగా అవినీతి అక్రమాల గూర్చి సమాచారాన్ని తీసుకోగా అనంతరం సంఘం అధ్యక్షుడు ముద్దసాని ప్రదీప్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎడ్ల సతీష్ తో పాటు మరికొంత మంది పాలకవర్గ సభ్యుల నుండి సమాచారాన్ని అసిస్టెంట్ రిజిస్ట్రార్ తీసుకున్నారు. పాలకవర్గ సభ్యులు ఆరోపణలు చేసిన వాటికి రికార్డులు అందుబాటులో లేనందున వారికి ఏమైనా వివరణ ఇచ్చేందుకు కనీసం 10 రోజుల గడువు ఇవ్వాలని అసిస్టెంట్ రిజిస్ట్రార్ రాజును సంఘం అధ్యక్షుడు కోరారు. వీరి వెంట సంఘం పాలకవర్గం, సీఈఓ రవీందర్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## జేడీ వైపు జనం మొగ్గు

### ప్రజల జేడీ అంటున్న ఉత్తర వాసులు

**విశాఖపట్నం, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** జై భారత్ నేషనల్ పార్టీ ఉత్తర నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న జేడీ లక్ష్మీనారాయణ ప్రచారం ప్రజలను ఆకర్షిస్తున్నారు. ఎంత ఎదిగాం అనేది ముఖ్యం కాదు, సమాజం కోసం ఎంత ఒదిగాం అనేదే ముఖ్యం అని నిరూపిస్తున్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఉదయం 7 గంటలకే ప్రచారం మొదలు పెట్టి, ప్రతి వర్గ సామాన్యులతో మాట్లాడుతూ పని కి వెళ్ళే కూలీల కష్టాలను తెలుసుకుంటూ స్థానిక ప్రజల యోగక్షేమాలను కనుక్కుంటూ అందరితో కలిసి పోతున్నారు. ఈ ప్రచారం చుసిన స్థానిక అధికార ప్రతి పక్ష అభ్యర్థులు బయపడుతున్నారు అంటే లక్ష్మి నారాయణ ప్రభావం ఎలా ఉందో అర్థం అవుతుందని స్థానికులు పేర్కొన్నారు. అలాగే విశాఖ ఉత్తర నియోజకవర్గంలో తాటిచెట్లపాలెం కి చెందిన జై భారత్ నేషనల్ పార్టీ కార్యకర్త శ్రీనివాస్ తండ్రి అకాల మరణ వార్త తెలుసుకొని స్వయంగా ఆయనే ఆ కార్యకర్త ఇంటికి వెళ్లి నివాళులు అర్పించారు. ప్రస్తుత ఎన్నికల హడావుడికి, నాయకులకు భిన్నంగా సామాన్యులే లక్ష్యంగా ఆయన ప్రచారాన్ని కొనసాగించడం అందరిలోనూ ఆసక్తి రేపుతోంది.



# కాపులంతా కూటమి వైపు నిలబడాలి

### కాపు సంఘాల జేపీసీ ప్రతినిధులు



**విశాఖపట్నం, ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** కాపులంతా కూటమి వైపు నిలబడాలని కాపు జేపీసీ సభ్యులు ఆరేటి మహేష్, కాపు ,ఉద్యమ నేత ఆకుల రామకృష్ణ కోరారు. విశాఖ పౌర గ్రంథాలయంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ కాపులను వైసిపి ప్రభుత్వం వచించిందన్నారు. ఈడబ్ల్యుసి రిజర్వేషన్ అయిదు శాతాన్ని అమలు చేయకపోవడం వల్ల కాపు విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు అన్నారు. ఒక్క కాపు సబ్సిడీ రుణం కూడా ఇవ్వలేదని ఆరోపించారు.వైసీపీ ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ సర్వనాశనం అయిపోయాయని ఆరోపించారు. ఈ రాష్ట్రం తిరిగి బాగుపడాలంటే దూరదృష్టి ఉన్న చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి కాపులకు తీరని అన్యాయం చేశారన్నారు. ఎక్కువగా కౌలు రైతులు ఉన్న కాపు కులాన్ని కూడా అణగదొక్కేశారన్నారు. అక్షర క్రమంలో ప్రథమంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు అన్ని రంగాల్లో వెనకబడి పోయిందన్నారు. కూటమి ఏర్పాటులో ప్రధాన పాత్ర పోషించి ఎక్కడ తగ్గాలో తగ్గి రాష్ట్ర భవిష్యత్తు కోసం శ్రమిస్తున్న పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామన్నారు. కాపు జేపీసీ సభ్యులు ఆరేటి ప్రకాష్ మాట్లాడుతూ ఆనాడు పోరాడి కాపు కార్పొరేషన్ సాధించామన్నారు. తద్వారా ఎన్నో ప్రయోజనాల పొందామన్నారు. ఈడబ్ల్యుసిలో అయిదు శాతం రిజర్వేషన్ కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు కేటాయించడం చంద్రబాబునాయుడు వల్ల సాధ్యమైందన్నారు. పోరాడి సాధించుకున్న ఈడబ్ల్యుసి రిజర్వేషన్లు వైసీపీ పూర్తిగా అమలు చేయకపోవడం దారుణం అన్నారు. రిజర్వేషన్ కేటాయించి ఉంటే విద్యార్థులకు ఎంతో మేలు జరిగేదన్నారు. అమలు చేయకపోవడం వల్ల కాపు విద్యార్థులకు రావాల్సిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రాలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 500 పైచిలుకు కాపు భవనాలను నిర్వీర్యం చేసిన ఘనత వైసిపికి చెందిందన్నారు. విదేశీ విద్యను కూడా మూడు సంవత్సరాలుగా పరిగణనలోకి తీసుకోకుండా మోసం చేశారన్నారు. విదేశీ విద్యను కూడా తుంగలో తొక్కేరన్నారు. ఒకప్పుడు పోరాడి సాధించుకున్న ఫలితాలు ఇప్పుడు అమలు చేయక పోవడం దుర్మార్గమన్నారు. కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు చెందిన వారంతా ఆలోచన చేయాలని కోరారు. ఈ ప్రభుత్వానికి ఏ రకంగా బుద్ధి చెప్పాలో అందరూ గమనించుకోవాలని సూచించారు.

రాజధాని, పోలవరం ప్రాజెక్టు పూర్తిగా నాశనం చేశారన్నారు. కాబట్టి కాపులతో పాటు అన్ని వర్గాలూ ఆ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుమ్మల సత్యారావు, ప్రగడ చిన నాగేశ్వరరావు, కర్రీ వెంకటరమణ సిరిసిపల్లి రమణ, మార్కివీడు మణికంఠ, అన్నం వెంకట్రావు, తోట రామానుజం, గొల్లకోట సుబ్బారావు పాల్గొన్నారు.

## ఉప్పల్ లో ఇద్దరు డ్రగ్ పెడ్లర్లు అరెస్ట్



**ఉప్పల్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** హైదరాబాద్‌లోని ఉప్పల్లో ఇద్దరు అంతరాష్ట్ర డ్రగ్ పెడ్లర్లు పట్టుబడ్డారు. రాజస్థాన్ నుంచి హైదరాబాద్ కు కారులో ఎండిఎంఏ డ్రగ్స్ ను తీసుకువస్తున్న మనోజ్ విష్ణోయ్, బుద్ధ రామ్ లను ఉప్పల్ పోలీసులు, ఎల్బీనగర్ ఎస్ ఓ టి పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 100 గ్రాముల ఎం డి ఎం ఏ డ్రగ్స్, 500 గ్రాముల నల్లమందు నాలుగు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# మనిషి కష్ట సుఖాల్లో తోడుగా నిలిచిన పాట

### పాట మానవ చైతన్య ప్రవాహిని : సుద్దాల



**శేరిలింగంపల్లి. ఏప్రిల్ 16(నిఘా న్యూస్):** ప్రతి ఉద్యమం లోనూ పాట మనిషిని ముందుండి నడిపించిందని ప్రముఖ సినీ గేయ రచయిత డా.సుద్దాల అశోక్ తేజ పేర్కొన్నారు. మానవ చరిత్రలో ఆదిమ కావ్యం పాటేనని, అది శ్రమనుంచే పుట్టిందని ఉత్పత్తి ప్రక్రియలోనూ కాయకష్టంలోనూ పనితో పాటే పాట వర్ధిల్లిందని ఆయన వివరించారు.


యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మాళవీయ మిషన్ ఉపాధ్యాయ శిక్షణా కేంద్రం, కేంద్రీయ విశ్వవిద్యాలయం హైదరాబాదు, కళాశాల విద్యాశాఖ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ లోని డిగ్రీ కళాశాలల తెలుగు అధ్యాపకులకు కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం నిర్మాణ కార్యక్రమం. మంగళవారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో సుద్దాల అశోక్ తేజ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమం యు. జి .సి,మాళవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో పది రోజుల పాటు జరుగుతుంది. ఈ కార్యక్రమం యు.జి.సి., మాళవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ సంచాలకులు ఆచార్య పి ప్రకాష్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కార్యక్ర మానికి అధ్యక్షత వహించిన ఆచార్య పి. ప్రకాష్ బాబు మాట్లాడుతూ కేంద్రీయ విశ్వవిద్యాలయం లోని మాళవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ ఉన్నత ప్రమాణాలతో విద్యా శాఖలోని అధ్యాపకులకు సహాయా చార్యులకు ఆచార్యులకు శిక్షణ ఇవ్వడం ద్వారా ఉన్నత విద్యా ప్రమా ణాలను పెంపొందించడంలోనూ, పరిశోధన పద్ధతులను, ప్రమాణాలను రూపకల్పన చేయడంలోనూ కీలకమైన పాత్ర పోషిస్తోందని తెలియజేశారు. ఈ సందర్భంగా సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ మానవ మహాప్రస్థానంలో పాట అత్యంత కీలకమైనదని, మానవ నాగరికత ప్రతి మలుపులోనూ మానవ ప్రస్థానాన్ని ముందుకు నడిపించిన ప్రతి ఉద్యమంలోనూ పాట మనిషిని ముందుండి నడిపించిందని పేర్కొన్నారు. మానవ చరిత్రలో ఆదిమ కావ్యం పాటేనని, అది శ్రమనుంచే పుట్టిందని ఉత్పత్తి ప్రక్రియలోనూ కాయకష్టంలోనూ పనితో పాటే పాట వర్ధిల్లిందని వివరించారు. కానీ కారణాంతరాల వల్ల పాటకు ద్వితీయ స్థానాన్ని సాహిత్య చరిత్ర ఇచ్చిందని ఇది బాధాకరమైన విషయమని తెలియజేశారు. మనిషి ప్రతి భావోద్వేగానికి పాట వేదికైందని, మనిషి కష్ట సుఖాల్లో మానవుడికి తోడుగా నిలిచిందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన పాట పరిణామ క్రమాన్ని నదితో పోలుస్తూ బొట్లు బొట్లుగా ప్రవాహంతో ప్రయాణమైన పాట ఈరోజు ప్రతి మానవుడి జీవితంలో భాగమైనటువంటి విషయాన్ని వివరించారు. అన్నమయ్య, త్యాగరాజు, రామదాసు, సుద్దాల హనుమంతు అందెశ్రీ,గద్దర్ వంటి భక్తి ప్రజావాగ్గేయ కారులను ఈ సందర్భంగా మనం స్మరించుకోవాలి గుర్తు చేశారు. మానవీయ విభాగాల డీన్ ఆచార్య వి.కృష్ణ మాట్లాడుతూ నూతన విద్యా విధానం 2020 ఉన్నత విద్యా వ్యవస్థలో అనేకమైన కీలక మార్పులను తీసుకొచ్చిందని వాటిపైన ఇంకా విస్తృతమైన చర్చ జరగాలని విద్యా వ్యవస్థలోని మార్పులే సామాజిక మార్పులకు దారితీస్తాయని కాబట్టి విద్యా విధానం రూపకల్పనలో మేధావి వర్గమైన అధ్యాపకులు కీలక పాత్ర పోషించాలని, అందుకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు చక్కగా ఉపయోగపడతాయని తెలిపారు. తెలుగు విభాగాధిపతి ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రీయ విశ్వవిద్యాలయంలోని యు.జి.సి., మాళవీయ మిషన్ ఉపాధ్యాయ శిక్షణ కేంద్రం (ఎంఎంటిటిసి) ఆంధ్ర ప్రదేశ్ లోని డిగ్రీ కళాశాల అధ్యాపకులకు చాలా అంశాలలో శిక్షణ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ పి. విజయ కుమార్ మాట్లాడుతూ తెలుగు భాష ఆధునిక కాలానుగుణంగా ఎదగాల్సిన అవసరం ఎంతో ఉందని అందుకు కావాల్సిన పరిశోధన సాంకేతికత వంటి అంశాలపై అధ్యాపకులు నైపుణ్యాలను పెంపొందించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ లో వివిధ కళాశాల నుంచి వచ్చిన అధ్యాపకులు, విశ్వవిద్యాలయ తెలుగు విభాగం ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మేము కబ్జా కోర్లము కాదు


### గుడి భూములను సంత స్థలాలను కాపాడుతాం

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు, ఏప్రిల్16 (నిఘా న్యూస్):** మల్లు రవిని గెలిపిస్తే కాంగ్రెస్ డబుల్ ఇంజన్ సర్కారు వస్తుందని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు.పెబ్బేరులో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని, మల్లు రవిని గెలిపిస్తే కేంద్రంలో రాహుల్ గాంధీ కాంగ్రెస్ ప్రధాని అవుతారన్నారు. డబ్బులు ఇంజన్ సర్కార్ తో రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయన్నారు.రాష్ట్రంలో ఇది వరకే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. అదే విధంగా కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇటు తెలంగాణ, అటు భారతదేశం కూడా సుభిక్షంగా ఉంటుందని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు.మంగళవారం పెబ్బేరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మాది కూడా డబుల్ ఇంజిన్ సర్కారు అవుతుందని, డబుల్ ఇంజిన్ సర్కారు ను ఆశీర్వదించాలని కోరారు.మా ఎంపీ అభ్యర్థి మల్లు రవిని ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.గత ప్రభుత్వంలో ఓట్ల కోసం నీళ్లు ఇచ్చిన అని చెప్పి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రగల్బాలు పలికి ప్రభుత్వం మారె సరికి కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు ఇస్తలేదని మా మీద దుమ్మెత్తి పోస్తున్నారని ఫైర్ అయ్యారు. కృష్ణా నదిలో ఉన్న నీటిని రైతులకు ఎలా ఇవ్వాలో మాకు తెలుసు మేము కృష్ణా నదికి కబ్జా చేయము పెబ్బేరు సంతను కబ్జా చేయము, గుడి భూములను కబ్జాలు చేసే వాళ్ళము కాదు ప్రజలకు సేవ మాత్రమే చేస్తామని అన్నారు.

## సీఎం రమేష్ కు చిరంజీవి మద్దతు



**విశాఖపట్నం ఏప్రిల్ 16 (నిఘా న్యూస్):** పొత్తు లో భాగంగా అనకాపల్లి నుంచి బిజెపి ఎంపీ అభ్యర్థిగా మాజీ రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ పోటీ చేయనున్నారు. ప్రచారంలో భాగంగా ఆయన మెగాస్టార్ చిరంజీవితో భేటీ అయ్యారు తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ ను చిరంజీవి అభినందించారు. తన మద్దతు ఎప్పుడూ ఉంటుందని ప్రజల కోసం పాటుపడే వారికి తన మద్దతు ఇస్తానని తెలిపారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com